రేపు పక్షవాతం రోగులకు మెడికల్ క్యాంప్

నవతెలంగాణ -నల్గొండ టౌన్

నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల ,ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్ బీపీ ఫిట్స్ పక్షవాతం రోగులకుఫిబ్రవరి 18 మూడో ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంవిఎన్ ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పీ నర్సిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జబ్బులు ఉన్నవారు 2,3 రోజులకు ముందే టెస్టులు చేసుకుని, ప్రస్తుతం వాడే మందులు డాక్టర్ రాసిన స్లిప్పులు , పరీక్ష రిపోర్టులు తీసుకొని రావాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ పాల్గొంటారు. ఈ క్యాంపు నల్గొండ పట్టణంలోని ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం,సిపిఎం కార్యాలయం వద్ద, బస్టాండ్ రోడ్ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇంకా ఇతర వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 9490098311 సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ
నల్లగొండ
1
శనివారం ఫిబ్రవరి 17, 2024 www.navatelangana.com

కాకతీయ హైస్కూల్లో స్వపరిపాలనా దినోత్సవం

నవ తెలంగాణ- నార్కట్ పల్లి



స్థానిక కాకతీయ హై స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ముద్దం స్వప్న నరసింహ గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం వైపు అహర్నిశలు కృషి చేయాలని అప్పుడే తమ లక్ష్యాన్ని సాధిస్తారన్నారు. విద్యార్థులు ముఖ్యమంత్రిగా బింగి హేమంత్... మంత్రులుగా సాయి శ్రీ., సిద్ధార్థ,పల్లవి, కలెక్టర్గా చందన డీఈవోగా శివ ,జెడ్పీ సీఈఓ గా సిగ స్రవంతి, ఎంఈఓ గా సాత్విక్ ఆర్డీవో గా వర్షిత జాయింట్ కలెక్టర్ గా మానస , జెడ్పీచైర్మెన్గా యశ్వంత్ తదితరులు తమ పాత్రలను పోషించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు లక్ష్మి స్వప్న జానకి రాంబాబు లింగస్వామి మల్లేష్,గీతతదితరులు పాల్గొన్నారు.

నల్ల చట్టాలతో మోడీ దగా



చిట్యాల

- దేశ ఆర్థిక స్వావలంబనకే ముప్పు
- మోడీ గద్దె దిగాలని కార్మిక నేతల డిమాండ్



నల్లగొండటౌన్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లచట్టాలు తీసుకొచ్చి ప్రధాని నరేంద్రమోడీ కార్మికులను, రైతులను దగా చేస్తున్నారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వంత్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల రద్దు చేసి హక్కులు కాలరాస్తున్న విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్లాక్టవర్ సెంటర్లో సీఐటీయూ, ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ,బీఆర్టీయూ, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేలాది మంది కార్మికులతో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ మోడీ కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా నూతన చట్టాలను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చడానికి తీవ్ర కుట్రలు చేస్తున్నారన్నారు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను వందశాతం వాటాలు కార్పొరేట్లకు తెగ నమ్ముతున్నారని దేశంలో కోట్లాది ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ భారతదేశం వెలిగిపోతుందన్నారు. అచ్చేదిన్ హాయిగా విశ్వగురు మేకిన్ ఇండియా ఆత్మనిర్భల్ భారత్ పేర్లతో మోసపూరిత నినాదాలు ఇచ్చి ప్రజలను ఓటు బ్యాంకు రాజకీయాలకు చేస్తున్నారని వారు విమర్శించారు. కార్మికుల పనిగంటలు ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచిందన్నారు. రైతులు ,కార్మికులు నిరసన కార్యక్రమాలు చేయకుండా ఢిల్లీ లోకి ప్రవేశించకుండా పోలీసుల తోటి నేటి ఫిరంగులు ,రోడ్లపై ఇనుప మేకులు ,భారీ కేడ్లు ,సిమెంటు గోడలు పెట్టి రహదారులను మూసి వేశారన్నారు. ఈ ధర్నాకు ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మోహినుద్దీన్, సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పాణ్యం వెంకట్రావు, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, ఐఎఫ్టీయూ పట్టణ అధ్యక్షులు రావుల వీరేశ్ ల అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం,ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి దొనకొండ వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు నాయకులు ఇందూరు సాగర్,బీఆర్టీయూ యనమల్ల వెంకటేశం, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కత్తుల ఈశ్వర్ కుమార్, అంగన్వాడీ ఉద్యోగుల సంఘం నాయకురాలు కే విజయలక్ష్మి, సరిత, రెండవ ఏఎన్ఎం జిల్లా కార్యదర్శి పద్మ గీతా రాణి, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బైరబోయిన బిక్షం, ఎల్ఐసి ఏఓఐ నాయకులు నలపరాజు సైదులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు బాసాని వెంకటయ్య, కె శ్యాంసుందర్, వివిధ సంఘాల నాయకులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, అవుట రవీందర్, జమాలుద్దీన్, నరసింహారెడ్డి, బొరేశు మారయ్య, సలివోజు సైదాచారి, విశ్వనాథుల లెనిన్, గుండె రవి, రేవెల్లి యాదయ్య, నళిని,పల్లె నగేష్, శంబిరెడ్డి, సైదులు, హనుమంతు నాయక్, కత్తుల యాదయ్య, ఉపేందర్ , చంద్రమ్మ లింగమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ బైక్ ర్యాలీ

నల్లగొండ కలెక్టరేట్ :ప్రభుత్వ ప్రభుత్వ సంస్థలలో ఎగుమతి దిగుమతి పనులు చేస్తున్న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం దేశవ్యాపిత కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్



నల్లగొండకలెక్టరేట్

కార్యక్రమంలో భాగంగా ఎఫ్సీఐ , బేవరేజెస్, పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీలు పట్టణంలో కలెక్టరేట్ నుండి బిటిఎస్, ప్రకాశం బజార్, మైసయ్య సర్కిల్ నుండి పెదగడియారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా పెన్షన్ సౌకర్యం కల్పించే విధంగా హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అవురేషు మారయ్య, కాడింగ్ రవికుమార్, బేవరేజెస్ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చల్ల యాదయ్య, కార్యదర్శి లొడంగి ఉపేందర్ ఎఫ్సీఐ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పల్లె నగేష్, కోశాధికారి వట్టిపల్లి వెంకన్న, నకిరేకంటి సత్తయ్య, శ్రీనివాస్, పాండు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న



మునుగోడు

మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో సీఐటీయూ, రైతు సంఘం ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మికుల సమ్మె కు కార్మికులు రైతు సంఘం నాయకులు అధిక సంఖ్యలో హాజరై సమ్మెను సక్సెస్ చేశారు. ఈ సందర్భంగాసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం మాట్లాడుతూ రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని , పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, కార్మిక చట్టాలను రద్దు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న , మండల కార్యదర్శి మిర్యాల భరత్ ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పార్ వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు సురికి చలపతి సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య మందుల పాండు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను , వేముల లింగస్వామి , వీరమల్లు, సాగర్ల మల్లేష్, అరుణ, పెద్దమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి :దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వారికి కొమ్ము కాస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



కొండమల్లేపల్లి

రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య అన్నారు. శుక్రవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద కార్మిక సంఘాల నాయకులతో కలిసి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అమ్మేసి దేశ సంపదను కొల్లగొడుతుందన్నారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలనీ రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ మద్దతు ధర అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనందు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మంపాటి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్, మండల అధ్యక్షులు కే లక్ష్మణ్, చరణ్ ,మధు ,శివ, వెంకటేష్, సత్యనారాయణ, ఆంజనేయులు ,ప్రజాసంఘాల నాయకులు ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



చండూర్

చండూర్ : కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు నశించాలని,నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్న పాక లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం దేశ వ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా ఇందిరా గాంధీ చౌరస్తా నుండి చండూర్ మార్కెట్ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని రంగాల కార్మికుతో ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ గాంధీ సెంటర్లో సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు.. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్, సిఐటియు జిల్లా నాయకులు మోగుదాల వెంకటేశం, సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, అన్నేపర్తి వెంకన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కత్తుల సైదులు, ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులునాంపల్లి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ముంతవెంకటేశ్వర్లు, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాశం లింగయ్య ఉపాధ్యక్షులు చిన్న వెంకన్న, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల సహాయ కార్యదర్శి



నకిరేకల్

వెంకటాచారి, కొండల్,మండల ఉపాధ్యక్షులు నాగిళ్ల లక్ష్మణ్, పాల్గొన్నారు.

నకిరేకల్ : సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త గ్రామీణ బంద్ నకిరేకల్ పట్టణంలో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల మాట్లాడుతూ హరిత విప్లవ పితామహుడు డాక్టర్ స్వామినాథన్ సిఫారసులను రైతులకు మద్దతు ధర, రైతు బీమా లాంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచాలని అలాంటప్పుడే డాక్టర్ స్వామినాథనికి ఇచ్చిన భారతరత్న అవార్డు సార్ధకం అవుతుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు బడ్జెట్ లో రెండు లక్షల కోట్లు కేటాయించి 200 రోజులు పని దినాలు పెంచాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలరి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఒంటపాక వెంకటేశ్వర్లు రైతు సంఘం మండల కార్యదర్శి మర్రి వెంకటయ్య తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మర్రి బక్కయ్య సాకుంట నరసింహ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గింజల లక్ష్మి కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక కృష్ణ గీత సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల అంజయ్య సిఐటియు నాయకులు సూరారపు వీరయ్య అమాలి సంఘం నాయకులు మల్సూర్, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు లక్ష్మణరావు ,, మధ్యాహ్న భోజన కార్మికులు మండల అధ్యక్షులు సైదమ్మ,వసంత పాల్గొన్నారు.



హాలియా

హాలియా : కార్మికుల కడుపులో కొట్టి కార్పొరేట్లకు మోడీ దోచిపెడుతున్నారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి నాగిరెడ్డి , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు విమర్శించారు.శుక్రవారం హాలియాలో సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా కుదించి కార్మికుల సంక్షేమాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. నిత్యవసరాలు వస్తువృద్ధులను వెంటనే తగ్గించాలని విద్యుత్ సౌరణ బిల్లు 2022 ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్కే బషీర్, ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు అన్వర్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరేష్, రమేష్ , చిలుముల దుర్గయ్య, రేబెల్లి వెంకటేశ్వర్లు, పాదిల వెంకన్న, సుధాకర్, కేతపల్లి సైదులు, యాదయ్య, ఏసుబ్, జానిమియా, కట్నం వెంకటయ్య, సైదుసేన్, సుధాకర్, రవి నాయక్, పరుశు, శంకర్, జాను పాల్గొన్నారు.



కేతెపల్లి

కేతపల్లి : వివిధ రంగాలలోని కార్మికుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తలపెట్టిన గ్రామీణ భారత్ బందును శుక్రవారం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో గ్రామీణ బంద్ జరిపి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య సిఐటియు నాయకులు రాజు కెవిపిఎస్ నాయకులు వంగూరి వెంకన్న గోలి ఎల్లయ్య పాల్గొన్నారు.



మర్రిగూడ

మర్రిగూడ : ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని చౌరస్తా నుండి బస్టాండ్ వరకు సీఐటీయూఅనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిన రైతాంగ,కార్మిక వర్గ ప్రజల సమస్యల పరిష్కరించడంలో విఫలమైందన్నారు..ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య,సిపిఐ మండల నాయకులు బుర్ర శేఖర్,అబ్బనగొని కృష్ణయ్య,ఎరుకలి యాదయ్య,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు వట్టిపల్లి హనుమంతు,ఊరు పక్క లింగయ్య, సీఐటీయూ అనుబంధ సంఘాల మండల అధ్యక్ష,కార్యదర్శులు,ఆయా సంఘాల కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి

నాంపల్లి : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు నశించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దేశ వ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో సీఐటీయూ ఆఫీసు నుండి అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్, అంగడిబజార్ పురవీధుల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా, వివోఏలు, గ్రామపంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికుల,తో అన్ని రంగాల కార్మికుతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందరంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాల రమావత్ కవిత, ఏదుళ్ళ కవిత, జిల్లా కమిటీ సభ్యులు కొరె లలిత,సిర్ర మమత, సునీత, రజిత, అరుణ, నీలిమ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు నాంపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి పల్లేటి హరికృష్ణ, వెంకటయ్య రవి, మరియమ్మ, అరుణ, ఎల్లయ్య, వివో ఏల సంఘం మండల కార్యదర్శి ఎస్ కే ఫర్హానా, బిక్షమ్మ, సంతోష పద్మావతి వసుమతి భవాని,తదితరులు పాల్గొన్నారు.



నిడమనూరు

నిడమనూరు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలందరూ ప్రతిఘటించాలని కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ప్రజల ను కోరారు. శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా మండలకేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పాలనలో రైతాంగం కార్మిక వర్గం ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య కుంచెం శేఖర్ ముత్యాల కేశవులు రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు గుత్తా శ్రీనివాస్ రెడ్డి బాల నారాయణ, ఉట్ల పూర్ణ వింజమూరు కరుణాకర్ మలికంటి నరసింహ కోమండ్ల అంజనేయులు వంగూరి వెంకన్న ఊరగొండి గోవిందు గుత్తా వెంకటరెడ్డి ఎడ్ల వెంకటయ్య, గ్రామపంచాయతీ కార్మికులు వెంకటమ్మ రాములు సైదమ్మ మైసయ్య సాంబయ్య ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వింజమూరి పద్మ, మొరం మాధవి మేడే పద్మ పోలే నయోమి మమత తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల టౌన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేకత్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో సీఐటీయూ , రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం సమ్మె హక్కుల్ని కాలరాస్తుందన్నారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీనివాస్, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య,నారబోయిన శ్రీనివాసులు, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మేడి సుగుణమ్మ,సిఐటియు నాయకులు పబ్బు స్వామి నాగయ్య (ఐడియల్)ఎళ్ల మారయ్య కడగంచి నర్సింహా (రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్) ఏనుగు వెంకటరెడ్డి,పాల లక్ష్మయ్య, బాకీ అండాలు మేడి శోభ,(మున్సిపల్ వర్కర్స్) సిలివేరు అంజయ్య, అజీజ్ (లారీ డ్రైవర్స్) మంకాల బాలమ్మ జంగయ్య, యాదయ్య (గ్రామ పంచాయతీ వర్కర్స్), వడ్డేపల్లి శంకర్, మహేష్ (భవన నిర్మాణ వర్కర్స్)దూడల యాదయ్య, సింహాద్రి (హమాలీ) బెల్లి యాదయ్య,బరాల స్వామి,బద్దుల రమేష్ (ప్రైవేటు ఎలక్ట్రీషియన్) పాలమాకుల అర్జున్,కుక్కల ముత్యాలు, జిట్ట స్వామి, ఆటో (డ్రైవర్స్)వి.బి.కే లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు నెలికంటి నర్సింహా, గుడిసె లక్ష్మీనారాయణ,లడే రాములు కల్లూరి కుమార స్వామి, కందగట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండడెస్క్

నల్లగొండడెస్క్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి విమర్శించారు. శుక్రవారం కనగల్ మండల కేంద్రంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకార్మికులు పోరాడు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందన్నారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కాలువ లింగస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కందుల సైదులు, ఐద్వా మండల కార్యదర్శి సుల్తానా, డివైఎఫ్ఐ రైతు సంఘం నాయకులు జిల్లా నాయకులు అక్రమ్, బ్రహ్మానంద రెడ్డీ విజయ్,నర్సింహ బిక్షం,మంజుల,ఆటో యూనియన్ నాయకులు ఆజీ, మన్మథ, శ్రీను, కొండయ్య, ఎల్లేష్, గాజుల నగేష్, రాజు, సత్తయ్య, బాబా, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండడెస్క్

నల్లగొండ మండలం చెన్నారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ మాట్లాడారు. రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం పార్లమెంట్లో ఆమోదించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షుడు కట్ట అంజయ్య, పంచాయతీ, భవన నిర్మాణ, సిఐటీయూ వివిధ అనుబంధ సంఘాల కార్మికులు జిల్లపల్లి మంగా, బొల్లం సత్తయ్య, సైదులు, ఉప్పునూతల శ్రీను, శైలజ, శ్రీశైలం, మారగోని అంజయ్య, మేడగోని మారయ్య, లింగమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.



దేవరకొండ

దేవరకొండ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా గ్రామీణ భారత్ బందులో భాగంగా శుక్రవారం సీఐటీయూ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు.సీఐటీయూ కార్యాలయం నుండి మీనాక్షి చౌరస్తా, ప్రధాన రహదారి నుండి స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాస్తారోకో నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలోసీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నాగటి నాగరాజు, బిజిలి లింగయ్య, ఎం. పర్వత రెడ్డి ,ఆర్. ముత్యం, నల్ల శీను, నల్ల సైదులు, ఆశా వర్కర్ కాట్రావత్ శైలు, విమల ,పుష్పలత ,పార్వతి , దిండి పుష్పలత,మున్సిపల్ వర్కర్లు పొట్ట తారమ్మ, యేసు, రాంబాబు, శీను, జంగయ్య, ఏసోబు, బుర్రి కొండల్ ,పుల్లయ్య సర్వం బోడియా, సర్వం సాయిలు, ఎడ్ల కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ :కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు



కట్టంగూర్

మానుకోవాలని నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అన్ని రంగాల కార్మికుతో ర్యాలీ చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో నిరసన సభ నిర్వహించారు. ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో ఆటోలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జీపీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొన్న అంజయ్యసీఐటీయూ మండల నాయకులు గుడుగుంట్ల రామక్రిష్ణ, ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి తవిటి వెంకటమ్మవిఓఏ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు పొడిచేటి సులోచన,పిఎన్ యం గోపి, మధ్యాహ్నం భోజన కార్మికురాలు కంకణాల శోభ భవన నిర్మాణ సంఘం కత్తుల శంకర్, హమాలీ వర్కర్స్ కొండ్రాపి వెంకన్న, ఆటో యూనియన్ నాయకులు మేడి శ్రీను, కత్తుల హనుమంతు, యాదయ్య, యాదయ్య, లింగయ్య, బండారు యాదయ్య శ్రీను, వెంకటేశం,సైదులు వెంకటయ్య, గణేష్, పురుషోత్తం పాల్గొన్నారు.

నార్కట్పల్లి : కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో సీఐటీయూఆధ్వర్యంలో 500 మంది అసంఘటిత రంగ కార్మికుల తో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీ అమ్మనబోలు రోడ్డు చౌరస్తా నుంచి మునుగోడు రోడ్డు చౌరస్తా వరకు, తిరిగి నల్గొండ చౌరస్తా వరకు అక్కడ నుంచి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో.సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్నమాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దు లు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లూరి యాదగిరి గౌడ్ కెయుపిఎస్ నాయకులు దండు రవి పలికారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎనస్నే సాహెబ్. సైదులు, మంద గోపాలు , లక్ష్మి, సామ జానకి, జానీ, గోపాలు,



నార్కట్పల్లి

నూతన ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుమలగిరి మండలానికి నూతన ఎస్సైగా వచ్చిన సత్యనారాయణగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు మర్చిపోలేనివని, ప్రజాసేవ చేస్తున్న లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, మాజీ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, ఐతా శ్రీనివాస్, గిరిగౌడ్, గణేష్, లక్ష్మణ్, బన్నరినర్సయ్య, పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల మహమ్మదాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మదాపురం గ్రామానికి చెందిన బొలిశెట్టి లింగయ్య (65) తన పొలానికి నీరు పెడుతుండగా విద్యుద్ఘాతమై అక్కడికక్కడే మృతి చెందాడు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



'కేసీఆర్, మాజీ మంత్రులను అరెస్టు చేయాలి'

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలపై కాగ్ నివేదిక ఇచ్చిన సమాచారం ఆధారంగా వెంటనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాటి అతని క్యాబినెట్ మంత్రులందర్నీ వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కెసిఆర్ అక్రమాలకు పాల్పడుతున్నాడని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం మొదటి నుండి ఆధారాలతో సహా చెబుతున్నారని అయినా ఏవీ లెక్క చేయని కేసీఆర్ కమీషన్లకు కక్కుర్తి పడి వేలకోట్ల ప్రజా సొమ్మును దుర్వినియోగం చేశారని ఆరోపించారు.ఈ సమావేశంలో రైతు జనసమితి జిల్లా ఉపాధ్యక్షులు తండు రాములుగౌడ్, ఎస్‌టీ సెల్ జిల్లా కార్యదర్శి జాటోతు శ్రీనునాయక్,విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్‌గౌడ్,యువజన సమితి ఆత్మకూరు మండలఅధ్యక్షులు గడ్డం యాకోబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా కనకదుర్గమ్మ జాతర

నవతెలంగాణ-చిలుకూరు

అన్ని పార్టీలకు మతాలకతీతంగా జరిగే జాతరే కనకదుర్గమ్మ జాతర అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాట బృందం జాతాను ప్రారంభించి మాట్లాడారు.30 ఏండ్ల నుండి గ్రామంలో కనకదుర్గమ్మ జాతరను అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆశించదగ్గ విషయమన్నారు. అనంతరం బీఆర్ఎస్ మండలఉపాధ్యక్షుడు నంద్యాల రాంరెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు పార్టీలో చేరగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు,కాంపాటి వెంకటయ్య,రెమిడ్యాల రాజు, వజ్రపు లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పట్టణంలోని బొడ్రాయి బజార్‌లో గల వేదాంత భజన మందిరంలో రథసప్తమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సూర్యభగవానుడు తనఅశ్వాలతో రథాన్ని ఉత్తరం వైపు పయనించే రోజును దేశవ్యాప్తంగా రథసప్తమిని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. దేవాలయంలో అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు సూర్యభగవానుడికి పూజలు నిర్వహించారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, ఆలయ చైర్మెన్ రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకిరకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, శీలాశంకర్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలకేంద్రంలోని తిమ్మాపురం గ్రామ శివారులో గల సూర్యక్షేత్ర దేవాలయంలో ప్రత్యేక నాగశుద్ధ సప్తమినాడు సూర్యజయంతిని పురస్కరించని రథసప్తమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా సూర్యదేవాలయంలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సౌరఆరాధకులు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, ఆలయఅర్చకులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయంలోని బూరుగడ్డలో మల్లు నాగిరెడ్డి ధర్మపత్ని ఆదిలక్ష్మీ దంపతులు చౌటపల్లి మండల వాస్తవ్యులు రథసప్తమి సందర్భంగా శుక్రవారం గోపూజ నిర్వహించారు. మంత్రిప్రగడ వంశీ భరత్, డాక్టర్ సుదర్శన్‌నాయుడు, యస్. శ్రీనివాసరావు, కుక్కడపు సైదులు, పులిపాలవెంకటేశ్వర్లు, చల్ల శ్రీనివాసరావు, ఆకునూరు మురళీ, మనోహర్‌రావు, జి. వేణుగోపాలరావు, అమరబోయిన వేణుగోపాల్, పల్లప్రోలు, నర్సింహామూర్తి,తురక వెంకటేశ్వర్లు, మేడిగ ప్రియంవద గోపూజకు సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడంబై మనోహరాచార్యులు, యరగాని గోపాలం, మాడుగు లింగయ్య, గురవయ్య, ఆలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, వై. రమేష్, వై.ఉపేందర్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని వేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రాతకాల అర్చన అనంతరం ఆదిత్య పారాయణం చేశారు సూర్య భగవానుడిని అలంకరించి సహస్రనామాలు పఠించారు.ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, సీత, అర్చకులు నర్సింహాచార్యులు, స్థానాచార్యులు, దామోదరాచార్యులు ,కొత్త కళావతి, గర్రె భారతమ్మ, వంకాయల పద్మ, వెన్న పద్మ, శివకుమారి, ఈశ్వరమ్మ, సరోజరమ్మ, కోటా సూర్యప్రకాష్, గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఈ నెల 14 న బయ్యారం ప్రాంతంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్,వరంగల్ జిల్లా కార్యదర్శి గోపన్నలతో పాటు మరో ఇద్దర్ని పోలీసులు కస్టడిలోకి తీసుకున్నట్టుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక ఆరోపించారు.శుక్రవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు.అరెస్ట్ చేసిన వారి ప్రాణాలకు హాని తలపెట్టకుండా, వెంటనే వారందర్ని కోర్టులో హాజరుపర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాసమస్యలపై నిత్యం పోరాటాలు చేసే వారిపై కేసులు పెట్టి జైలులో నిర్బంధించడం దుర్మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, వీరబోయిన రమేష్, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక,కోశాధికారి జయమ్మ, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు వాజీద్,పద్మ, గౌరమ్మ పాల్గొన్నారు.

సిరికొండ పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం


నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని సిరికొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికా రులుగా వేషధారణలు ధరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్ రావు, ప్రధానో పాధ్యాయులు ఎం.శ్రీను, ఉపాధ్యాయులు బి.శ్రీనివాసాచారి, డి.కోటేశ్వరరావు, సీహెచ్.ఉషారాణి పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ల ఆధ్వర్యంలో పెద్దఎత్తున సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా గరిడేపల్లి మెయిన్ చౌరస్తాలో సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కే యాకూబ్, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్, ,మైబెల్లి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కామళ్ళ నవీన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాచమల్ల రామస్వామి, దోసపాటి భిక్షం, యానాల సోమయ్య దోసపాటి సుధాకర్ పాల్గొన్నారు.


గరిడేపల్లిలో...

పెన్‌పహాడ్ : మండలంలో నిర్వహించిన సమ్మెలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, పంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీను, గుంజ వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ళ ఏడుకొండలు, నన్నెపంగ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.


పెన్‌పహాడ్‌లో...

42 కార్మిక చట్టాలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కార్మికులు పోరాడి సాధించుకున్న 42 చట్టాలను కుదిస్తూ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన కార్మిక శ్రామిక గ్రామీణ భారత్‌బంద్‌లో ఆయన మాట్లాడారు కార్మికుల చట్టాలను కుదించడం ఫలితంగా హక్కులను కోల్పోయే పరిస్థితి దాపరించి దని ఆందోళన వ్యక్తం చేశారు.పదేండ్లుగా బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు.


సూర్యాపేట


హుజూర్‌నగర్‌లో...

చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చింది తప్ప హామీలను నేటికీ అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌శక్తులకు కటబెట్టేందుకు పూనుకున్నదని విమర్శించారు.సహకారరంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందన్నారు.రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఆందోళన ఫలితంగా 750 మంది రైతులు చనిపోయారని వారి కుటుంబాలకు ఇప్పటివరకు కనీసం పరిహారం ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు.ఢిల్లీకి తమ హక్కుల కోసం రైతులు తరలి వస్తుంటే బీజేపీ పభుత్వం రోడ్లపై మేకులు కొట్టి అదే విధంగా రైతులపై బాష్పవాయు ప్రయోగాలు చేసి లాఠీచార్జి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు ఉన్న 18 గంటలు పని చేసె విధానాలు నేడు మోడీ ప్రభుత్వం అమలు చేయబోతుందన్నారు.దీనికి వ్యతిరేకంగా కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కోరారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే పద్ధతుల్లో చట్టం తేవాలని కోరారు. పేద,మధ్య తరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ


మోతెలో...

చెయ్యాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను మంత్రి వర్గం నుండి తొలగించి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంతకు ముందు స్థానిక కొత్త బస్టాండ్ ఎదుట బస్సులు బయటికి పోకుండా నాయకులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులు జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డితో సహా పలువుర్ని అరెస్ట్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్‌కుమార్,సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, దళిత బహుజన శ్రామిక రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుశంకర్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లిసైదులు, తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటొరెడ్డి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి, ప్రజాసంఘాల జిల్లా నాయకులు ములకలపల్లి రాములు, పోరెండ్ల దశరథ, గంట నాగయ్య, పోలబోయిన కిరణ్, భరత్,కొప్పుల రజిత,ధనియాకుల శ్రీకాంత్, వీరబోయినరవి, ఎం.రాంబాబు, వల్లపుదాసు సాయికుమార్, ఎల్గూరి గోవింద్,


మద్దిరాలలో..

మేకనబోయినశేఖర్,నిమ్మల ప్రభాకర్, గోపగానిరవి, నాగరాజు హరికృష్ణ నవీన్, వేల్పులవెంకన్న, మందడి రాంరెడ్డి, మామిడి సుందరయ్య, అర్వపల్లి లింగయ్య, నాగిరెడ్డి, శేఖర్‌రెడ్డి, నారాయణ, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలకేంద్రంలో వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ ఈకార్యక్రమంలో సీపీ(ఐ)ఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్,మాలోత్ బాలూనాయక్,సీఐటీయూ నాయకులు ఎస్‌డీ.రన్‌మియా, పొడిశెట్టి రాము, సీపీఐ మండల కార్యదర్శి అమరవరపు పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల :కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ దేశ సంపదన కొల్లగొడుతుందని రైతుసంఘం రాష్ట్ర నాయకులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు. పట్టణకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అల్ ట్రేడ్ యూనియన్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐటీయూమండల కార్యదర్శి నీలా రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన సభలో శేఖర్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొదమగుండ్ల నాగేష్, జిల్లా అధ్యక్షులు ధూళిపాల ధనుంజయనాయుడు, కుంకు తిరుపతయ్య, పాతూరు శ్రీను, ఎడ్ల సైదులు, మీనయ్య, శ్రీను, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, రావులసత్యం, మధ్యాహ్నభోజన కార్మికులు మంగమ్మఆశావర్కర్లు తులసి, సీత, ధనలక్ష్మి మరియమ్మ, ఆటోయూనియన్ కార్మికులు, పెయింటింగ్ కార్మికులు, లారీ యూనియన్ కార్మికులు, హమాలీలు, ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : ఆత్మకూర్‌ఎస్ మండలంలో బంద్ నిర్వహించారు.ఆత్మకూరుఎస్ గ్రామంలో గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, తహసీల్దార్ ఆఫీస్, ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బంద్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటొరెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి


మేళ్లచెర్వులో...

అవిరే అప్పయ్య, మండలనాయకులు, సోమిరెడ్డి దామోదర్‌రెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, చక్రయ్య దశరథ,యాతాకుల వెంకన్న, దేగల వెంకటకృష్ణ, విజయరెడ్డి, అబ్బగాని భిక్షం, గంపల ఎల్లయ్య పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని ఏపూర్ గ్రామంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వినయ్, ఉపాధ్యక్షుడు పరికపెల్లి రమేశ్, భిక్షపతి, రమేష్, కృష్ణ, గణేష్, వంశీ,మధుసూదన్, నిమ్మల శ్రీను,ఉపేందర్,వీరయ్య, మల్లేశ్, అల్లావుద్దీన్,సుభాష్ పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : జాతీయకార్మిక సంఘాలైన సీఐటీయూ, రైతుసంఘం,వ్యవసాయ కార్మికసంఘం,సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలకేంద్రంలో బంద్,రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపుసైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని


నేరేడుచర్లలో...

విమర్శించారు.

మోతె : మోడీ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ప్రభుత్వరంగసంస్థలను ఆదాని,అంబానీలకు అమ్మేస్తూ లూటీ చేసిన ప్రభుత్వాన్ని గద్దె దించాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.మండలకేంద్రంలో వ్యకాస,సీఐటీయూ, రైతుసంఘం, అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గ్రంథాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ములుకూరిగోపాల్‌రెడ్డి, సీఐటీయూ సీనియర్ నాయకులు గుంటగానిఏసు, వ్యవసాయకార్మిక సంఘం మండల నాయకురాలు జంపాల స్వరాజ్యం, అఖిల భారతరైతుకూలి సంఘం జిల్లా నాయకులు కోట మధుసూదన్‌రెడ్డి,గ్రామపంచాయతీవర్కర్స్ యూనియన్ జిల్లానాయకులుచిట్యాల రవిచంద్ర,మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేష్,భవననిర్మాణకార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, సీఐటీయూ సీనియర్ నాయకులు నార్ల రంగయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు దోసపాటి శ్రీను, రైతు కూలీ సంఘం మండలనాయకులు ముత్తయ్య, లింగయ్య, వ్యవసాయకార్మిక సంఘం మండలకార్యదర్శి కిన్నెర పోతయ్య, ఐద్వా మండల నాయకురాలు అండం వెంకటమ్మ కల్లుగీత కార్మికసంఘం మండల నాయకులు సోమగాని మల్లయ్య, నాయకులు పొడపంగి లక్ష్మీనారాయణ, జలగం తిరుపతయ్య, తుమ్మ కొమ్మ అక్కులు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసేందుకు కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ ప్రయత్నిస్తున్నదని,దాన్ని ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుగులోత్ రాజారాంనాయక్ అన్నారు. మండలకేంద్రంలో వివిధకార్మిక సంఘాల ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శ్యాంసుందర్,పున్నయ్య, కోటరామస్వామి, సీఐటీయూనాయకులు వల్లా సుదర్శన్, అంతయ్య, ఎల్లయ్య, దేవరాజ్,ముత్తయ్య,బిల్డింగ్ వర్కర్స్ నాయకులు నాగేష్,ప్రభాకర్, శేఖర్, సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు పేర్ల నాగయ్య,గొడ్డలి నర్సయ్య, కాసర్ల దుర్గయ్య, పరుశరాం,సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తడకమల్ల సంజీవ,షేక్‌కాశీం, బాలకృష్ణ, సీపీఐ ఎంఎల్ ప్రతిఘటన నాయకులు మల్సూరు, సీపీయూఎస్ఐ నాయకులు మట్టపల్లి లింగయ్య పాల్గొన్నారు.

మునగాల : మండలకేంద్రంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం,సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గ్రామీణబంద్ ప్రశాంతంగా నిర్వహించారు.ఈ


కోదాడలో...

కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరంవెంకటొరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్,ఐఎన్‌యూసీ నాయకులు కాసర్ల వెంకట్,రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి,సీఐటీయూ మండలకార్యదర్శి బచ్చలకూర స్వరాజ్యం, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు ఆరె రామకృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్ పాల్గొన్నారు.

సూర్యాపేటకలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త కార్మికుల సమ్మె -గ్రామీణ భారత్ బంద్ పిలుపులో భాగంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్ నుండి శంకర్ విలాస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.నిరసన చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి టౌన్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ప్రజాఫ్రంట్ జిల్లా కన్వీనర్ కోటయ్య,పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, వీరబోయినరమేష్, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు సురం రేణుక,కోశాధికారి జయమ్మ,ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు వాజీద్,విజయ్,పద్మ,రమణ,లక్ష్మీ జెబా, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో.. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయం ధర్మభిక్షం భవన్ వద్ద అఖిల భారత రైతు సంఘం, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ, సీపీఐల ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు,పార్టీ నాయకురాలు అనంతుల మల్లీశ్వరి, ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్లు, వర్కర్లు, ఏఐకేఎస్, ఏఐవైఎఫ్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో...జిల్లాకేంద్రంలో న్యూడెమోక్రసీ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నుండి కొత్త బస్టాండ్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్,ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్యలు,ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, సామ నర్సిరెడ్డి, మూరగుండ్ల మధు,అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షులు బోల్లే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి విమర్శించారు.మండల కేంద్రంలో సీపీఐఎం,ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపి దంతాలపల్లి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు మాదాసు యాదగిరి, రామ నరసయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు


అర్వపల్లిలో...

భూతం సతీష్, కోశాధికారి పోతరాజు సందీప్, సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు బొబ్బిలి మీనయ్య, రామ్మూర్తి, నారాయణ,వీరయ్య, భవన నిర్మాణకార్మిక సంఘం నాయకులు ఎస్‌కె.అక్బర్, సూరం కృష్ణ, భాస్కర్, జీలకర్ర రామకృష్ణ, యాదగిరి, వీరస్వామి, రాములు, హమాలి యూనియన్ నాయకులు పోతరాజుసతీష్, వెంకన్న, లింగరాజు, రమేష్, మనోజ్, మహేష్, ఆటో డ్రైవర్లు ఏకస్వామి, అంజయ్య, మహేష్ ప్రశాంత్, ఉమేష్ ,రాంపాక రాజు చరణ్, బాబు, ఏకయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలకేంద్రంలో సీపీఐ(ఎం), సీపీఐఎంఎల్, భవన నిర్మాణ కార్మికులు. రైతు కార్మిక సంఘాల వామపక్షాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో


మఠంపల్లిలో..

ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్నా నిర్వహిస్తున్న నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, ఎంసీపీఐ తుంగతుర్తి డివిజన్ ఇన్‌చార్జి ఈదుల వీరపాపులు, రైతు, కార్మిక సంఘం నాయకులు బొడ్డుశంకర్. భవననిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మాగి లింగయ్య,శిగ వెంకన్న, మరి సైదులు,వజ్జె సాయి, సంపతివెంకన్న, వజ్జె సైదయ్య, శివ, శ్రీకాంత్, సిగ శ్రీనివాస్, ఎల్లావుల అవులయ్య, రమావత్ వెంకన్న, జమడగుంట్ల కృష్ణయ్య, పనస భద్రయ్య, గుగ్గిల నాగయ్య ,సంపత్, పున్నయ్య పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తున్న కేంద్రంలో ఉన్నబీజేపీ ప్రభుత్వం మెడలు వంచి కార్మిక కర్షక హక్కులను సాధిస్తామని అఖిలపక్షం నాయకులు అన్నారు. పట్టణంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఐఎన్టీయూసీల ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయం నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు వందలాది మంది కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన


మునగాలలో..

బహిరంగ సభలో ఐక్య కార్మిక, రైతు సంఘాల నాయకులు వక్కవంతుల కోటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు, దొడ్డా వెంకటయ్య, పారసీతయ్య, షేక్ లతీఫ్, ముత్యాలు మాట్లాడారు.సమ్మె సందర్భంగా కోదాడలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు బంద్ చేయించారు.ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు.ఎర్రజెండాలతో నిర్వహించిన ర్యాలీతో పట్టణంలో ఎరుపెక్కిపోయింది.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్‌లతీఫ్, పోతురాజు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ఆవు దొడ్డి ధనమూర్తి, ఎస్ రాధాకృష్ణ, ఐఎఫ్‌టీయూ నాయకులు అచ్యుతరావు,వి.నర్సింహారావు, కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి బసవయ్య, బొల్లు ప్రసాదు,కార్మిక నాయకురాలు గోపమ్మ,మమత, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో ఎస్‌కెఎం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు పల్లె వెంకట్‌రెడ్డి ఐఎన్‌టీయూసీ నియోజకవర్గఅధ్యక్షుడు ,బెల్లంకొండ గురువయ్య, పోటు లక్ష్మయ్యలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన మూడు వ్యవసాయక చట్టాలను ఉపసంహరిస్తూ రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యుడు ఎల్లావుల రాములు ,కాంగ్రెస్ కిసాన్ సెల్


తుంగతుర్తిలో...

నాయకులు మేకల నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు శీలంశ్రీను, పోషనబోయిన హుస్సేన్, దుగ్గి బ్రహ్మం, ఎలక సోమయ్య, రెడ్డిపిన్నపురెడ్డి, వెంకట్‌రెడ్డి, గోపి, ఏఐటీయూసీ నాయకులు జడ శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు,కాకి అజయ్ కుల రమేష్ జెర్టీ ప్రసాద్ దేవర మల్లేశ్వరి జక్కుల మల్లయ్య ఎస్‌కె.సైదా,సీహెచ్.రాము, ముక్కంటి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్ :పట్టణకేంద్రంలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన భారత్ బంద్ విజయవంతమైంది. సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ, బీఆర్ఎస్‌కేవీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలంశ్రీను, రైతుసంఘం నాయకులు పల్లెవెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, పోసనబోయిన హుస్సేన్, ఎలక సోమయ్యగౌడ్, శీలం వేణు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూర్‌ఎస్‌లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | ఫిబ్రవరి 17, 2024 | www.navatelangana.com

శ్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని స్మశాన వాటికలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ కి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు రెహన్ షరీఫ్, ఫారూఖీ వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈనెల 25వ తేదిన ముస్లింల అతి పవిత్రమైన పండుగ లిషబ్ ఏలి లిబరాత్‌లి రోజు ముస్లింలు మసీదులలో జాగారం నిర్వహించి రాత్రి సమయంలో శ్మశాన వాటికలకు వెళ్తారని భువనగిరి పట్టణంలో ఈద్గాలో ఉన్నటువంటి స్మశాన వాటికలో మరియు ఖాజీ మహేల్లాలో ఉన్న స్మశాన వాటికలో మరియు హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న శ్మశాన వాటికలో బుర్హనియ దర్గా, శ్మశాన వాటికలలో వసతులు కల్పించాలని కోరినట్టు తెలిపారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మునజీర్, ఇర్ఫాన్, అల్తాఫ్, మలిక్, ఫెరోజ్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన వారిని సన్మానించిన జెడ్పీ చైర్మెన్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయిన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి సిహెచ్ కృష్ణా రెడ్డి, నల్గొండ జిల్లాకు బదిలీ అయిన ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి శ్రీనివాస్ రావు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ధనావత్ బీకు నాయక్ , జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎన్ శోభారాణి , ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి డి విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పిటిసిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్

నవతెలంగాణ-వలిగొండ



వలిగొండలో..

దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని వారి డిమాండ్ల సాధన కోసం దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న వారి పోరాటాన్ని అనుచాలని చూసే ప్రభుత్వ విధానం మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన దేశవ్యాప్త గ్రామీణ బంధు సమ్మెకు సీపీఐ(ఎం), సీపీఐ పార్టీలు సంపూర్ణమైన మద్దతు ప్రకటించాయన్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రానికి పూర్వమే కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మికులకు యూనియన్ పెట్టుకోకుండా హక్కులు అవకాశాలు లేకుండా కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని అన్నారు. వెంటనే కార్మిక చట్టాలు ఉల్లంఘనను



యాదగిరిగుట్టలో..

మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర నాయకులు పైళ్ల గణపతి రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశంలు అధ్యక్షత వహించగా సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సుక్క రామచంద్రం, ఏఐటీయూసీ జిల్లా నాయకులు, బొడిగే సుదర్శన్, సీపీఐ(ఎం), సిపిఐ జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, ఎల్లంకి మహేష్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కూర శ్రీనివాస్,చీర్క శ్రీశైలం రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి సింగారపు వెంకటేశం, మాజీ మండల కార్యదర్శి మొగిలిపాక ఎల్ల స్వామి,టౌన్ అధ్యక్షుడు మల్గ కుమార్, కార్యదర్శి పోలేపాక శంకర్, మండల నాయకులు అరూరు నరసింహ,మాసంపల్లి శ్రీనివాస్, చేగురి నాగేష్,బోయ యాదయ్య,చలి చీమల కృష్ణ, సిపిఎం, సిపిఐ నాయకులు పలుసం స్వామి సుద్దాల సాయికుమార్, కొమ్ము స్వామి పలుసం లింగం, ఎర్ర నరసింహ,రెపక ముత్యాలు, బంధారపు దనుంజయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట:

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్లను రద్దుచేసే వరకు కార్మికుల పోరాటం ఆగదని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా గోశాల నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, ఐఎన్‌టి సి నాయకులు రేగు బాలనరసింహ, బిఆర్పి నాయకులు భరిగే నర్సింలు హెచ్ఎంఎస్ నాయకులు సంపత్ లు మాట్లాడారు. స్వతంత్ర పూర్వం నుండి పోరాడు సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి సూబ్బురు సత్యనారాయణ ఏఐటియుసి జిల్లా నాయకులు



రాజాపేటలో..

అండాలు, ఆఖిలపక్ష కార్మిక నాయకులు గుండు నరసింహ, దేవేందర్, ముక్కెర్ల వెంకటమ్మ ,శోభ ,చెక్క రమేష్ ,మంగ వెంకటేష్ కళ్లెం కృష్ణ ,బండి జంగమ్మ పేరబోయిన మహేందర్, పేరబోయిన పెంటయ్య భీమగాని రాములు, కాలే స్వామి ,కంబాలస్వామి ,చుక్కల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి:

మోదీని, బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రం నుండి గద్దె దింపితేనే దేశానికి రక్షణ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం జరిగిన భారత్ బంద్‌లో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోరాస్తారోకో, ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాలను ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతోందన్నారు. అందరికీ గృహ వసతి కల్పించి



సంస్థాన్‌నారాయణపురంలో..

ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇంటి నిర్మాణానికి సహకారం ఇవ్వాలని వారు కోరారు వీరితో పాటు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు ఐఎన్‌టియుసి బ్లాక్ అధ్యక్షులు కుక్క దానయ్య సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డేపల్లి యాదగిరి సిపిఐ నాయకులు చీరాల పెద్ద నరసింహ, నాయకులు జంగమ్మ వసంత, పారిజాత, కవిత, బాలయ్య, వెంకటేష్, సత్తయ్య, గట్టు వెంకటేష్ , నరసింహ, బాలరాజు, చాంద్ పాషా, బాబు, కుక్క నరేష్, సత్తయ్య, నరసింహ, పాల్గొన్నారు.

రాజాపేట:

బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా శుక్రవారం జరిగిన గ్రామీణ భారత్ బంద్, సమ్మె భాగంగా రాజపేట మండలంలో ప్రజలందరూ పాల్గొని సంపూర్ణంగా విజయవంతం చేశారు. రాజపేట వివేకానంద విగ్రహం నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం వద్ద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం, ఏఐటీసీ మండల కార్యదర్శి మూలపోషయ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు దయ్యాల సిద్ధులు, ఐఎఫ్టియు నాయకులు బుగ్గ నరసింహులు, నాయకులు ఎమ్మె బాలరాజ్ ,కోయ బాబు, సిఐటియు నాయకులు మహేష్, రాజ్యం సిద్ధి లింగం, బాల్లి శ్రీశైలం, జూకంటి చంద్రయ్య, కాకర్ల మల్లేష్, పుప్పాల మల్లేష్ ,దోమల పాండు, బచ్చలి నర్సింహులు, ఎర్ర గోకుల రంజిత్ పాల్గొన్నారు. అలాగే మండలంలో.. సిఐటియు సంఘం తరుపున మిషన్ భగీరథ యూనియన్, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్, స్కూల్ స్విపర్స్ యునియన్, పశుమిత్ర యూనియన్ సంఘాలు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న మాట్లాడారు. సమ్మెలో భాగంగా పసుమిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వడ్లకొండ వరలక్ష్మి,మిషన్ భగీరథ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సంపత్, అంగన్వాడీ యూనియన్ నాయకులు భూలక్ష్మి, శోభ, గౌరమ్మ,సరిత, మిషన్ భగీరథ యూనియన్ మండల అధ్యక్షులు అశోక్, స్కూల్ స్విపర్స్ యునియన్ అధ్యక్షులు వెంకటయ్య పాల్గొన్నారు.

భువనగిరిరూరల్:

మండలంలోని హనుమాపురం గ్రామంలో దేశవ్యాప్త సమ్మె కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ తెలిపారు. సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ బంధు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మోట ఎల్లయ్య, రైతులు రంగా నారాయణ, కార్మికులు శీను, నరసింహ, బిక్షపతి, మల్లేష్, రాజమణి, బల్లమ్మ, అంగన్వాడీ టీచర్ ఉమా లు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అనాజిపురం గ్రామంలో నిర్వహించిన బంద్‌లో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం పాల్గొని మాట్లాడారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50



భువనగిరిరూరల్‌లో..

శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి అబ్దుల్లపురం వెంకటేశం, నాయకులు ఎదునూరి వెంకటేశం, కడారి క్రిష్ణ, బోల్లేపల్లి స్వామి, ఎండి ముస్తఫా, గంగణబోయిన బాలనరసింహ, బొల్లేపల్లి క్రాంతి, మావురం కృష్ణా, మకోలు గోపాల్ లు పాల్గొన్నారు.

గుండాల:



గుండాలలో..

భారత్ బంద్‌లో భాగంగా గుండాల మండల కేంద్రంలో వివిధ రంగాల కార్మికులు ఎమ్మార్వో ఆఫీస్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ, ఎర్ర సీమోను, ఏఐటీయుసీ మండల అధ్యక్షుడు ఇటికల పరుషరాములు, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు గిరి, ఇంద్ర, సుశీల, వాణి, ప్రభాకర్, సోమన్న, సురేష్, సూరి పాల్గొన్నారు.



చౌటుప్పల్ రూరల్‌లో..

చౌటుప్పల్‌రూరల్

సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ట్రాన్స్పోర్ట్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు ఆల్ ఇండియా దేశవ్యాప్త గ్రామీణ సమ్మెను శుక్రవారం చిన్న కొండూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ నల్లచట్టాలను తీసుకువచ్చి రైతాంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి బిజెపి ప్రభుత్వం కొమ్ము కాస్తుందని దుయ్యబెట్టారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, బిల్డింగ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ గ్రామ అధ్యక్షులు తిగుళ్ల రమేష్, చీమ కండ్ల శ్రీరాములు ట్రాన్స్పోర్ట్ ఆటో యూనియన్ నాయకులు మాంద్ర కోటయ్య, చిగుళ్ల మల్లయ్య, ఎస్కే ఇబ్రహీం, నత్తి రవి, చక్క స్వామి, చక్క నవీన్ రైతు సంఘ నాయకులు చింతపల్లి నరసింహారెడ్డి ఎలకరాజు సత్యనారాయణ, జింకల యాదయ్య, కేసాని యాదయ్య, ఎలకరాజు యాదగిరి, నెల్లి సాయిలు, ఎలకరాజు మహి పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం:

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక దేశవ్యాప్త సమ్మె విజయవంతమైంది.ఈ సందర్భంగా సిపిఐ(ఎం), సిపిఐ, కాంగ్రెస్, సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎన్‌టియుసి నాయకులు మండల కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పలు



బీబీనగర్‌లో..

వ్యాపార సంస్థలను బందు చేయించారు నరేంద్ర మోడీకి హెచ్చరికలతో కూడిన నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోనూరు నర్సిరెడ్డి,జి శ్రీనివాసచారి,దోడ యాదిరెడ్డి,దుబ్బాక భాస్కర్,చిలువేరు అంజయ్య,ఎండి అక్బర్ అలీ,ఏపూరి సతీష్, చింతకాయల నరసింహ,రాచకొండ కృష్ణయ్య,కొంగరి మారయ్య, గణం అంజయ్య ,రాచకొండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్

గ్రామీణ బంద్, సమ్మె కార్యక్రమం విజయవంతమైందని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక పోచంపల్లి కూడలి వద్దకు కార్మికులుతో కలిసి ర్యాలీ నిర్వహించినారు. అనంతరం రాస్తారోకో చేపట్టారు. ఈ సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆశా వర్కర్లు, పరిశ్రమ కార్మికులు, మిషన్ భగీరథ, ట్రాన్స్ పోర్ట్ వివిధ రంగాల కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బండారు శ్రీరాములు, శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ, ఎస్ డి. ఉమర్, పలుగుల మునీశ్వర్ రెడ్డి, మంద కిరణ్ కుమార్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు ఎండి షాహీదా, ధనమ్మ, చెలిమెల శ్రీనివాస్, పొగాకు లక్ష్మయ్య, చెరుకు వసంత, వంగూరు జంగయ్య, తొర్రి యాదగిరి, మేకల శ్రీనివాస్, సుధాకర్, పంజాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్:



యాదగిరిగుట్ట రూరల్‌లో..

గ్రామీణ భారత్ బంద్, సమ్మెను యాదగిరిగుట్ట పెద్ద కందుకూర్‌లో విజయవంతం అయిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు అన్నారు. సమ్మె సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించి, వీరవెల్లి మల్లారెడ్డి స్మారక భవనం వద్ద నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, నాయకులు కాలే స్వామి, మాజీ సర్పంచ్ భీమగాని రాములు గౌడ్, పత్తి నరసింహులు, జోగు శ్రీనివాస్, జమ్ము వెంకటేష్, పత్తి సత్యనారాయణ, జమ్ము శంకర్, శ్రీను, గవ్వల శంకరయ్య, జమ్ము సిద్ధులు, జాగిలాపురం కనకయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రైతులపై మోడీ ప్రభుత్వ దమనకాండను ఖండిస్తూ మోడీ దిష్టిబొమ్మను ఐఎఫ్‌టియు, సిపిఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ, సీపీఐ(ఎం), సిపియుస్ఐల ఆధ్వర్యంలో దహనం చేశారు. సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడారు. సీపీఐ ఎంఎల్, న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి బీబీనగరం బాబు, సీపీఐ(ఎం) మండల నాయకులు వంటేరు పెంటారెడ్డి, సీపీఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి సుంచు దేవయ్య, అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బర్మ బాబులు మాట్లాడారు. ఈ బంధు కార్యక్రమంలో కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సుంచు ఆంజనేయులు, హమాలీ సంఘం అధ్యక్షులు ఇప్ప బిక్షపతి, సీనియర్



చౌటుప్పల్‌లో..

నాయకులు సుంచు రాములు, గ్రామ నాయకులు గ్యార నరసింహులు, నమిలే ఎల్లయ్య, బెజాడి రాములు, పారెల్లి వెంకటయ్య, గ్యార మహేందర్ , నరేందర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్:

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, ప్రజా, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మె మోడి ప్రభుత్వానికి చెంపపెట్టు కావాలని కార్మికసంఘాలు, ప్రజాసంఘాలు శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు పొట్ట కొట్టే విధంగా ఉన్నాయన్నారు. అనంతరం వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయకార్యదర్శి గంగదేవి సైదులు, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఏపీపీఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు కుర్మిద్ద శ్రీనివాస్, పిల్లి శంకర్, పగిళ్ల మోహన్‌రెడ్డి, చీరిక సంజీవరెడ్డి,



రామన్నపేటలో..

అలివేలు, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, బండారు నర్సింహ, గాలయ్య, మాంద్ర శ్రీను, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, బాతరాజు లింగస్వామి, మైలారం వెంకటేష్, శివశంకర్, రాజశేఖర్, బోరెం కమలమ్మ కస్తూరి ప్రమీల, సురేష్, శ్రీను, యాట నర్సింహ, నర్సమ్మ, యాదమ్మ, యాదయ్య సత్తయ్య ఎస్‌కె.మదార్ పాల్గొన్నారు.

రామన్నపేట:

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ఉద్యోగ హక్కులను కలరాస్తుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. సార్వత్రిక సమ్మెకు మద్దతుగా మండలంలోని వివిధ పాఠశాలల్లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. అనంతరం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి సుభాష్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, అంగన్ వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బాదె మంజుల, లలిత, బద్రున్నిసా, సుజాత, నకిరేకంటి రాము, భూడిద భిక్షం, వంగాల మారయ్య, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, దండిగ అంజయ్య, గంటెపాక శివ కుమార్, బల్గూరి అంజయ్య, మీర్ ఖాజాఅలి, యుఎస్పిఎస్పి జిల్లా, మండల నాయకులు ముసుగు వెంకట్ రెడ్డి, కంచి రవికుమార్, బోయ రాములు, బొక్క వెంకట్ రెడ్డి, కట్ట మల్లయ్య, సిలివేరు అనిల్ కుమార్, లింగయ్య, నజీబ్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకులు సకాలంలో రుణాలు అందించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాగే

నవతెలంగాణ-భువనగిరి

బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే బ్యాంకర్లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జూన్, సెప్టెంబర్, డిసెంబర్ త్రైమాసిక జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించి బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గత డిసెంబర్ వరకు 1421.26 కోట్లు వ్యవసాయ పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, దీనిలోనే వ్యవసాయ దీర్ఘకాలిక ఋణాలుగా 633.08 కోట్లతో మొత్తంగా వ్యవసాయ రంగానికి 2054.34 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. పిఎంఇజిపి, పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. నాబార్డు ద్వారా రాబోయే 2024-25 సంవత్సరానికి నిర్దేశించిన వార్షిక ఋణ ప్రణాళికను జిల్లా కలెక్టరు విడుదల చేశారు. జిల్లాలో 4513.06 కోట్ల ఋణ లక్ష్యంగా నాబార్డు నిర్ణయించింది. దీనిలో వ్యవసాయరంగానికి 2784.44 కోట్లు, సూక్ష్మ ఋణ ప్రణాళికకు 762.28 కోట్లు, విద్యారంగానికి 17.55 కోట్లు, గృహ నిర్మాణానికి 70.20 కోట్లు, ఇతర మౌళిక వసతులకు 11.76 కోట్లు, సోలార్ ఎనర్జీ సంబంధించి 15.01 కోట్లు బ్యాంకుల ద్వారా ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఈ నెల 26 నుండి మార్చ్ 2 వరకు రిజర్వ్ బ్యాంక్ ఆదేశానుసారం జిల్లాలో బ్యాంకర్ల సహకరంతో నిర్వహించాలని సూచించారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ అధికారి కె. శ్రీరామకృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఏ. కృష్ణన్ ఆర్బిఐ లీడ్ జిల్లా అధికారి తాన్య సంగ్మా , నాబార్డ్ డిడిఎం వినయ్ కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఎస్సీకార్పొరేషన్ ఈ డి శ్యామ్ సుందర్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు రమేష్ బాబు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు

శ్రీ సాయికృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్



నవతెలంగాణ-భువనగిరి

శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల భువనగిరి బంజారా హిల్స్‌లో శుక్రవారం టెక్స్ అకాడమీ వారు నిర్వహించిన సాఫ్ట్ స్కిల్స్ మరియు కంప్యూటర్ కోర్సులను అందించడానికి అర్హులు గల విద్యార్థుల కోసం ఆన్లైన్ ద్వారా పోటీ పరీక్షను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న 2021-24 షేక్ ముజీబ్ ఎంపికైనందుకు కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఉచిత కోర్సులతో పాటు ప్లేస్మెంట్ అందించే డ్రైవ్‌లను విద్యార్థుల సంకేతిక వికాసానికై ఖచ్చితంగా సహాయ పడతాయన్నారు. డిగ్రీ కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ తెలిపారు. శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్ బాబా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలిపారు. ఉచిత కోర్సులకు మరియు ఉద్యోగాలకు ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ కోర్సులతోపాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న టెక్స్ యాజమాన్యానికి ప్లేస్మెంట్ అధికారి మహమ్మద్ మోయిన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు శ్రావణ్ రెడ్డి మహేందర్ మాధవి రామకృష్ణ పరశురాములు దీపికా హారిక స్రవంతి రామాంజనేయులు శ్రీకాంత్ ప్రియాంక ప్లేస్మెంట్ డ్రైవ్ లో విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆలేరు పురపాలక సంఘం కమిషనర్‌గా లక్ష్మి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ నూతన కమిషనర్‌గా కే.లక్ష్మి శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమితులై పదవి బాధ్యతలు చేపట్టారు. పురపాలక సంఘం సిబ్బంది ఆమెకు శాలువాతో ఘనంగా సన్మానించారు. పూర్వపు కమిషనర్ చక్రపాణి వేరే చోటికి బదిలీ అయ్యారు.

యాదాద్రి మేడారం జాతర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-రాజపేట

మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో జరిగే యాదాద్రి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వాల్ పోస్టర్స్ ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు యాదాద్రి మేడారం కమిటీ సభ్యులు మరియు బేగంపేట, గౌరాయపల్లి, రఘునాథపురం గ్రామాల గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈనెల 21వ తేదీ నుండి 24 తేదీ వరకు నాలుగు రోజులపాటు జరిగే జాతరకు హాజరుకావాలని బీర్ల ఐలయ్యను నిర్వాహకులు కోరారు.

108 అంబులెన్స్‌లో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనాన్ని శుక్రవారం ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ 108 ప్రోగ్రామ్ మేనేజర్ నజీరుద్దిన్, జిల్లా ఈఎంఈ శివరామ్ అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించి, వాహనంలో వైద్య పరికరాలు పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అత్యవసర సమయంలో ఫోన్ వచ్చిన వెంటనే స్పందించాలని, రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి వీరమని పైలట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన చలమల్ల



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

బీజేపీ మాజీ నేత మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపా దాస్ మున్షి సమక్షంలో గాంధీభవన్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చలమల్ల కృష్ణారెడ్డి 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2022 మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరడంతో చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిరిగి 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో చలమల్ల కృష్ణారెడ్డికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో బీజేపీలో చేరి మునుగోడు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో చలమల్ల కృష్ణారెడ్డి బిజెపిలో ఆయన ప్రస్థానాన్ని కొనసాగించకపో వడంతో తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు అనే వార్తలు వస్తున్నాయి.త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని ఆయన వర్గీయులు చెప్తున్నారు.

20న జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈనెల 20న నెహ్రూ యువ కేంద్ర నల్లగొండ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలను ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఆన్లైన్ ద్వారా నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ప్రవీణ్ సింగ్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో విజేతలను రాష్ట్రస్థాయికి, తదుపరి రాష్ట్రస్థాయిలో గెలిచినవారు జాతీయస్థాయి పోటీలకి ఎంపిక అవుతారని పేర్కొన్నారు. పోటీలో పాల్గొనడానికి 1 ఫిబ్రవరి 2024 నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుంచి 25 సంవత్సరాల మధ్యలో ఉండాలని తెలిపారు.ఇతర వివరాలకు నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం లేదా 9052798602 చారవణిని సంప్రదించవచ్చని ఈ ప్రకటనలో తెలిపారు.

కేజీబీవీ పాఠశాల రికార్డులు తనిఖీ

నవతెలంగాణ-నాంపల్లి



నల్లగొండ జిల్లా విద్యాశాఖ ఫైనాన్స్అండ్ అకౌంట్స్ అధికారి సిహెచ్ యోగేంద్రనాథ్ సాధారణ తనిఖీలలో భాగంగా శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సంద ర్శించారు. సిబ్బంది హాజరు పట్టికలు, విద్యార్థుల హాజరు, క్యాష్ బుక్, స్టాక్ రిజిస్టర్లు, స్టాక్, స్టోర్ రూమ్స్ అన్ని పరిశీలించారు. రికార్డ్స్, రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్స్, స్టోర్ రూమ్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారని పాఠశాల ప్రత్యేక అధికారిని డి విజయ శ్రీ తెలిపారు. ఆయనతో పాటుగా సిస్టం ఎనలిస్ట్ బిక్షం, పాఠశాల ఫుడ్ ఇంచార్జ్ శ్రీలత, అకౌంటెంట్ సంపూర్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మోడీ వస్తే దేశం వినాశనమే :జూలకంటి

- ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి
- ఎస్కేఎం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మరోసారి మోడీ అధికారంలోకి వస్తే దేశం వినాశనమే అవుతుందని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టారని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం దేశవ్యాప్త గ్రామీణ నిర్వహించారు. అందులో భాగంగా మిర్యాలగూడలో సుందరయ్య పార్క్ నుండి రాజీవ్ చౌకు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో మోడీ ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటుకు దారదత్తం చేసి ఆ సంస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఆదానీ, అంబానీ లకే ప్రజల సంపదను అప్పజెప్పి దేశాన్ని అప్పుల పాలు చేశారన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా ప్రైవేట్ శక్తులకు అప్ప చెప్పాలని కుట్రలో భాగంగా కొత్త వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు దేశవ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున ఢిల్లీలో ఆందోళన చేయడం వల్ల మోడీ వెనక్కి తగ్గేదని ఆ చట్టాలను పూర్తిగా రద్దు చేయలేదన్నారు. వెంటనే ఆ చట్టాలను రద్దుచేసి రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆ ఉద్యమంలో చనిపోయిన రైతుల కుటుంబాలకు అధికారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఒకేసారి రుణమాఫీ చేయాలని 60 ఏళ్లు పైబడిన రైతులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నాలుగు కొత్త చట్టాలను తీసుకొస్తున్నారని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు కనీస వేతనం అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బంటూ వెంకటేశ్వర్లు, తిరుపతి రామ్మూర్తి భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయా కార్మిక సంఘాల నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఎండి చాంద్ పాషా ఎండి సయ్యద్, బొంది పార్వతీ, జూలకంటి మల్లీశ్వరి, రషీదా, శ్రీనివాస్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, రామచంద్ర, చౌగానీ వెంకన్న, అంజిబాబు, రవి నాయక్, వలపట్ల వెంకన్న, ఎర్రభూతు పద్మ, ఎస్కే షమీం, బైరెడ్డి రాణి, కరిమున్నిసా బేగం పాల్గొన్నారు.

ఎంపీడీవోలు తాగునీరు.. నిర్మాణ పనులపై దృష్టి సారించాలి

- చేతివృత్తుల వారిని గుర్తించి లక్ష్యాన్ని నిర్దేశించాలి
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



మండల పరిషత్ అభివృద్ధి అధికారులు గ్రామాలలో తాగునీరు, పరిశుభ్రతతో పాటు, నిర్మాణ పనుల పూర్తి పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఎంపీడీవోల సమీక్షా సమావేశానికి ఆమె హాజరయ్యారు. అంగన్వాడి కేంద్రాలలో నిర్మించనున్న టాయిలెట్లు, సిసి రోడ్లు, సబ్సెంటర్ల పూర్తికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంజనీరింగ్ అధికారులు సైతం త్వరితగతిన ఈ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు గ్రామాలలో తాగునీటి పరిస్థితిని విశ్లేషించాలని, ఏ గ్రామానికి ఎక్కడ నుండి తాగునీరు వస్తున్నది, ఎంతవరకు వస్తున్నది అన్న విషయాలను తెలుసుకోవాలని, గ్రామాలలో పరిశుభ్రత పై దృష్టి సారించాలని, వేసవి దృష్ట్యా ఎక్కడ మొక్కలు ఎండిపోకుండా చూడాలనిఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ పనులపై దృష్టి సాధించాలని, సాధ్యమైనంత ఎక్కువగా పనులు గుర్తించాలని సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద ఆయా మండలాల వారీగా చేతి వృత్తుల వారిని గుర్తించి లక్ష్యాన్ని నిర్దేశించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చి నూటికి నూరు శాతం వీటిని పూర్తి చేసి తీరాలని, అలాగే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల పూర్తిపై దృష్టిసారించాలన్నారు. మంజూరు ఇచ్చిన సిసి రోడ్లన్నింటిని వెంటనే పూర్తిచేసేలా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ రుణాల మంజూరు, ప్రధాన మంత్రి బీమా పథకం కింద అసంఘటిత కార్మికులందరూ నమోదయ్యేలా పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని, గ్రామపంచాయతీ స్వీపర్లు ఉపాధి హామీ కూలీలందరిని నమోదు చేయాలని ఆదేశించారు.అంతకుముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఆయా అంశాల వారీగా ఎంపీడీవో లతో సమీక్షిస్తూ పనుల పూర్తికి సమయాన్ని నిర్దేశించారు. ఈ సమావేశానికి జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండలరావు, ఎల్డీఎం. శ్రామిక్ హాజరయ్యారు.

వైష్ణవి కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ఇటీవల ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న దగ్గుబాటి వైష్ణవి అనుమానాస్పదంగా మృతి చెందినందున ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వైష్ణవి మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు.ఈవిషయమై శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైష్ణవి తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ వెంకట్రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న పేద విద్యార్థిని దగ్గుబాటి వైష్ణవి మృతి చాలా బాధాకర మన్నారు.పేద కుటుంబంలో పుట్టిన వైష్ణవి ఉన్నత చదువులు చదివి కుటుంబానికి అండగా ఉండాల్సిన సమయంలో అకస్మాత్తుగామృ తిచెందినందున వారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వైష్ణవి మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి మృతికి గల కారణాలను తెలపాలని కోరారు.వైష్ణవి కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.వైష్ణవి మృతి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసినట్టుగా కుటుంబంలో ఒకరికి ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగం ఇవ్వనున్నట్లు, ఎక్స్‌గ్రేషియా కోసం ప్రభుత్వానికి నివేదిక పంపామని,వైష్ణవి మృతికి సంబంధించిన సమగ్ర దర్యాప్తు కొరకు విచారణ అధికారిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో వైష్ణవి తల్లిదండ్రులు దగ్గుబాటి వెంకన్న,భాగ్యమ్మ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవింద్, టీఎఎస్ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పాల్వాయి పరుశరాములు, నాయకులు సూరయ్య, మామిడి సుందరయ్య తదితరులు ఉన్నారు.

నూతన ఎంపీడీవోగా జి సి మున్నయ్య

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల నూతన ఎంపీడీవో గా జి సి మున్నయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో సిద్దిపేట జిల్లా కొండపాక మండల ఎంపీడీవోగా విధులు నిర్వహించి బదిలీపై మర్రిగూడ కు వచ్చారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. నూతన ఎంపీడీవోకు ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

స్వపరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వనిపాకలలో నేడు స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులై బోధించారు. తమకు ఇష్టమైన ఉపాధ్యాయులను అనుకరిస్తూ, చాలా సృజనాత్మకంగా విద్యా పాటలు బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా, జిల్లా అధికారులుగా రకరకాల పాత్రలలో, పాత్రకు తగిన విధంగా ముస్తాబై, విద్యార్థులను అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు బాణాల శ్రీనయ్య చారి , ఉపాధ్యాయులు దంతూరి సైదులు గౌడ్ , రవీందర్ రెడ్డి , మల్లేశం , సరిత , కరీం , శోభ మరియు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

ఈవీఎంలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాములో నిర్వహిస్తున్న ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి శుక్రవారం తనిఖీ చేశారు. ఈనెల 5 నుండి ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో 20 మంది ఈసీఐఎల్ ఇంజనీరింగ్ అధికారులు, రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహిస్తున్నారు. శుక్రవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 5 శాతం ఈవీఎంల మాక్ పోలింగ్ సైతం నిర్వహించడం జరిగింది. కాగా జిల్లాలో 4222 బ్యాలెట్ యూనిట్లు, 2296 కంట్రోల్ యూనిట్లు, 2784 వివి ప్యాట్లు ఉండగా, వీటన్నింటికీ మొదటి స్థాయి తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో 4072 బ్యాలెట్ యూనిట్లు ,2291 కంట్రోల్ యూనిట్లు, 2779 వివి పాట్లు ఎన్నికల నిర్వహణకు ఉన్నాయని, తక్కినవి ఈసీఐఎల్ కు పంపించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎస్. అశోక్, సిపిఎం నుండి పి. నర్సిరెడ్డి, బిఆర్ఎస్ నుండి బి.పిచ్చయ్య, బిఎస్పి నుండి కె.కాన్షి రామ్, ఎస్. కె. చాంద్ పాషా,బిజెపి నుండి పి.లింగ స్వామి, టిడిపి నుండి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నార.

నియోజకవర్గ సమస్యలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి




రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో తుంగతుర్తి నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే మందుల సామేలు ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ తాను నియోజక వర్గ సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని వారు సానుకూలంగా స్పందించారన్నారు. నియోజకవర్గానికి ప్రధాన కేంద్రమైన తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదని తక్షణమే మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. గత ప్రభుత్వం పదేండ్లుగా పాలించిన రుద్రమ చెర్వును పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో రిజర్వాయర్‌గా మార్చాలని విన్నవించారు.నాలుగు మండలాల కేంద్రమైన మోత్కూర్‌లో డిగ్రీ కళాశాల, బస్ డిపో ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ మంత్రులకు విన్నవించారన్నారు. ప్రస్తుతం ఉన్న పీహెచ్సీని 30 పడకల ఆసుపత్రిగా మార్చడంతో పాటు పోస్టుమార్టం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కోరినట్లు సభలో తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో పూర్తిగా వెనుకంజులో ఉందని 130 ఎకరాల ప్రభుత్వ వివరణ చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా చేయాలని కోరారనన్నారు. నియోజకవర్గంలో ఒక్క రోడ్డు కూడా బాగోలేదని, సుమారు 300 కిలోమీటర్ల లో పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలానికి పైలెట్ ప్రాజెక్టు కింద దళిత బంధు పథకం ఏర్పాటు చేసిందని దళిత బంధు పథకంలో గత ప్రభుత్వం సుమారు 100 కోట్ల అవినీతి జరిగినట్లు, 70 మంది లబ్ధిదారులు తనకు ఫిర్యాదు చేసినట్లు, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

పంచాయతీలో రసీదులు మాయం !

- ఫోర్జరీ సంతకాలతో తప్పుడు రిజిస్ట్రేషన్‌కు ప్రయత్నం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండల కేంద్రంలోని నారాయణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇంటి పన్ను రసీదు బుక్కులో కొన్ని రసీదులు మాయమై అవకతవకలు జరిగినట్టుగా, ఫోర్జరీ సంతకాలతో తప్పుడు రిజిస్ట్రేషన్‌కు ప్రయత్నించినట్టుగా గ్రామస్తులు ఆరోపించారు. వివరాల్లోకెళితే.. మండల కేంద్రానికి చెందిన ఏపూరి శివయ్య అనే వ్యక్తి తనకు వారసత్వంగా రావలసిన ఇంటి స్థలం ఉందని అందుకు ధ్రువపత్రం ఇవ్వాలని ఇటీవల పంచాయతీ కార్యదర్శికి అర్జీ పెట్టుకోగా పంచాయతీ కార్యదర్శి తిరస్కరించారు. కాగా ధ్రువపత్రం రావాలంటే కొంత డబ్బు ఖర్చు అవుతుందని గ్రామ ఉప సర్పంచ్ తనను నమ్మించి ధ్రువపత్రం తనకు ఇచ్చినట్టు తెలిపాడు. సదరు రసీదుతో చౌటుప్పల్‌లోని సబ్ రిజిస్టార్ కార్యాలయం వద్దగల డాక్యుమెంట్ రైటర్ దగ్గరికి వెళ్లగా అది ఫోర్జరీ సంతకంగా గుర్తించి పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇవ్వడంతో పంచాయతీ కార్యదర్శి ఏపూరి శివయ్యపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు శివయ్యను విచారించగా ఉపసర్పంచ్ తన వద్ద కొన్ని డబ్బులు తీసుకొని తప్పుడు పత్రాలు ఇచ్చినట్లు పోలీసులకు తెలిపాడు. ఇదిలా ఉండగా గ్రామపంచాయతీ కార్యాలయంలో రసీదు బుక్కులు మాయమవడం, తప్పుడు ధృవపత్రాలు రాసి ఇవ్వడం అందులో పని చేసే సిబ్బంది సహకారం లేకుండా ఎట్లా బయటికి వస్తాయని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి సంతకాలు లేని రసీదులపై ఇంటి, నల్లా పన్నులు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. వసూలు చేసిన డబ్బులను సైతం ఎస్టీవోలో జమ చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నకిరేకల్ తహసీల్దార్‌గా మహమ్మద్ జమీరుద్దీన్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ తహసిల్దార్‌గా మొహమ్మద్ జమీరుద్దీన్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఆయనను టీపీసీసీ ప్రతినిధి నకిరేకంటి ఏసు పాదం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బ్రహ్మదేవర రమేష్, నాయకులు బొప్పని యాదగిరి, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ అబ్దుల్ మజీద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.

ఎంపీటీసీ నిధులతో అభివృద్ధి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిషత్ నిధుల నుండి నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ నేత ఆధ్వర్యంలో శుక్ర వారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ,పద్మ శాలి స్మశాన వాటికకు వాటర్ ట్యాంక్ నిర్మాణంకు నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి తడక పారిజాతమోహన్ నేత మాట్లాడు తూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలతో చర్చించి పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని చెప్పారు.సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఎంపిటిసిలకు నిధులు కేటాయిం చాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ సెక్రటరీ బ్రాహ్మనీ మాజీ సర్పంచ్ తడక రామాంజనేయులు మాజీ ఉపసర్పంచులు తడక వెంకటేశం, పాలమాకుల యాదయ్య మాజీ వార్డు మెంబర్లు గంజి లింగేషా, గంగాపురం నాగేష్ పద్మశాలికుల సంఘం అధ్యక్షులు తడక శ్రీనివాసు గ్రామ పెద్దలు కోడం రాములు, బుట్టి కృష్ణ, పాలమాకుల నరసింహ, తడక కోటేశ్వర్, గుర్రం శ్రీనివాసు, యనమల సంజీవ, బూడిద లింగ స్వామి, బూడిద సాయికుమార్, తడక చంద్రశేఖర్, గుర్రం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు సాగర్ సిమెంట్స్ మైనింగ్ ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని సాగర్ సిమెంట్స్ పరిశ్రమకు సంబంధించి పెదవి శివారిలో అమరేశ్వరి పరిశ్రమ వద్ద నేడు మైనింగ్ విస్తరణకు ప్రజాభిప్రాయసేకరణ చేపట్టబోతున్నారు.ఈవిషయమై పలువురు చాలాకాలంగా పరిశ్రమలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ ఉద్యోగులకు గుర్తించాలని కోరుతున్నారు.

శ్రీయోగానంద లక్ష్మీనర్సింహాస్వామిని సందర్శించిన జాయింట్ కలెక్టర్

నవతెలంగాణ-అర్వపల్లి



మండలకేంద్రంలోని శ్రీ యోగా నంద లక్ష్మీనర్సింహాస్వామి ఆలయాన్ని సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి కుటుంబసమేతంగా సందర్శించి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.త్వరలో జరగనున్న ఆలయ ఉత్సవ ఏర్పాట్లు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు మోరపాకసత్యం, భైరబోయిన మహారాజు, రెవెన్యూ అధికారులు, ఆర్ఐ జలంధర్,నవీన్,ఆలయ అర్చకులు రాంబాబు ఆచార్యులు, పవనాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలేరు అభివృద్ధిని మరిచిన గత ప్రభుత్వం

- రేవంత్ నాయకత్వంలో ఆలేరు అభివృద్ధి : బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలేరు అభివృద్ధిని మరిచిపోయి స్వలాభం చూసుకున్నారని దీంతో నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినందున ఆలేర్ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం జీరో అవర్‌లో అసెంబ్లీలో ఆలేరు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఆలేరు ప్రజలు సాగు తాగునీరు లేక ఇబ్బందులు పడుతుందన్నారు .ఆలేరు కు జీవనదిగా ఉన్న గంధమల రిజర్వాయర్ను గత ప్రభుత్వం దూరం పెట్టడంతో సాగు నిరు లేకుండా పోయిందని విమర్శించారు. కొంతమంది స్వలాభం కోసం బస్వాపురం రిజర్వాయర్ నిర్మించారని ఆ ప్రాజెక్ట్ తో ఆలేరుకు ఏటువంటి లాభం లేదన్నారు. వైటిడిఏ పేరుతో గుట్ట అభివృద్ధికి 1400 కోట్లతో ఖర్చు చేశారని అందులో 50% కమిషన్లకే ఖర్చయి ందని యాదాద్రి అభివృద్ధి అభివృద్ధి పనులపై జ్యుడిషియల్ ఎంక్వేరి వేయాలని కోరారు. నూతనంగా ఏర్పాటు అయిన మోటకొండూర్ మండలంలో ఎటువంటి ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించలేదని నియోజక వర్గంలోని రోడ్లన్నీ కంకర తేలి నాశనమ య్యాయని వాటి కి కూడా నిధులు కేటాయించాలని కోరారు.ఆలేరు నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలో కూడా అభివృద్ధి కాక వెనుకబడ్డాయని వీటన్నిటిని నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కృషి చేయాలని ఆయన కోరారు.

సమయానికి తెరుచుకోని పల్లె దవాఖాన

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని వైద్యాధికారులు

నవతెలంగాణ-చివ్వెంల



ప్రజాఆరోగ్యమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యతనిచ్చింది.గత ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో పల్లె దవాఖానలను బలోపేతం చేసింది. ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చింది.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలను చేరువ చేసేందుకు ప్రభుత్వం పల్లె దవాఖానలను ఏర్పాటు చేసింది.పల్లె దవాఖానలలో ఒక ఎంబీబీఎస్ వైద్యుడితో పాటు ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎం ఉండాలి. ఎంబీబీఎస్ డాక్టర్ లేని చోట స్టాప్‌నర్స్‌ను నియమించాలి.జ్వరాలు,ఇతర నొప్పులతో పాటు బీపీ,షుగర్,ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స మందులు అందించాలినేది ప్రభుత్వం లక్ష్యం. పల్లె దవాఖానాలు ఉదయం 9గంటల నుంచి 4గంటలవరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ దవాఖానకు వచ్చిన ప్రజలకు వైద్యం అందించాలి.అందుకు విరుద్ధంగా మండలంలోని, లక్ష్మీనాయక్‌తండాలో శుక్రవారం దవాఖాన తాళాలు ఉదయం 9:32 గంటల వరకు తాళాలు తియ్యకపోవడంతో అనారోగ్యంతో దవాఖానకు చూపించుకోవడానికి వచ్చిన రోగులు నిరాశతో వెళ్లిపోతున్నారని తండా వాసులు ఆరోపిస్తున్నారు. సమయానికి దవాఖానకు రాకపోయినా పట్టించుకునే వారే లేరని తండవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... గ్రామాలలో జిల్లా వైద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలనే గ్రామాల్లోని ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది తమను ఎవరు అడిగే వారు లేకపోవడంతో ఇష్టానుసారంగా సమయపాలన పాటించకుండా విధులకు హాజరవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాలలో గర్భిణులకు పభుత్వం అందించే డబ్బులు ఏఎన్ఎంలు సరైన సమయంలో డాటా ఎంట్రీ చేయకపోవడం వల్ల డబ్బులు రావడం లేదని ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా మండలంలో వైద్యాధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రవేట్ హాస్పిటల్స్‌కు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు క్యూ కడుతున్నారని విమర్శలు వినవస్తున్నాయి.ఇప్పటికైనా మండలంలోని పల్లె దవాఖానలను సమయానికి తెరిచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండి స్థానిక ప్రజలకు సరైన వైద్యం అందే విధంగా చూడాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వారిని విధుల నుంచి తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఈవిషయమై 'నవతెలంగాణ' జిల్లా వైద్యాధికారిని ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట డీఎస్పీగా భాద్యతలు చేపట్టిన రవిని శుక్రవారం మర్యాదపూర్వకంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, చందుపట్ల గ్రామ ఎంపీటీసీ కోడి బండ్లయ్య, తెలంగాణ ఉద్యమకారులు భాషపంగుసునీల్, కొలికపంగువాసు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.శాలువాతో సన్మానించారు.

విద్యుద్ఘాతంతో గుడిసె దగ్ధం

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని దేవునిగుట్టతండాలో శుక్రవారం చోటుచేసుకుంది.వివరాల్లోకెళ్తే..గ్రామానికి చెందిన గుగులోతు మాదన్ భర్త చనిపోవడంతో తనకున్న రెండు మేకలను సాదుకుంటూ జీవనం సాగిస్తుంది.రోజు మాదిరిగానే సాయంత్రం ఇంటికి వచ్చి భోజనం చేసి నిద్రిస్తుండగా అర్ధరాత్రి ప్రమాదవశాత్తు గుడిసెలో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు లేచాయి.గుడిసెకు అంటుకుని మంటలు ఎగిసి పడుతుండడంతో గమనించిన మాదన్ పరుగులు తీసి కేకలు వేయడంతో స్థానికులు స్పందించి నీటిని తీసుకువచ్చి మంటలను ఆర్పివేశారు.ప్రమాదంలో గుడిసెలో ఉన్న రెండు మేకలు,గృహోపకరణాలు, క్వింటాబియ్యం, రూ.12వేలు, తులం బంగారం కాలిపోయాయి.తుంగతుర్తి ఆర్ఐ రవీందర్‌రెడ్డి సిబ్బందితో సంఘటనాస్థలాన్ని పరిశీలించి పంచనామా చేశారు.సుమారు రూ.లక్ష ఆస్థినష్టం వాటిల్లిందని నిర్ధారించారు.

60ఏళ్లుగా విద్యాబోధన అందిస్తున్న ఏకైక పాఠశాల సెయింట్ జోసఫ్ పాఠశాల పాఠశాల యాజమాన్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ

గత 60 ఏండ్లుగా విద్యార్థులకు ఏలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాబోధన అందిస్తోన్న ఏకైక పాఠశాల నాగార్జున సాగర్‌లోని సెయింట్ జోసఫ్ స్కూల్ పాఠశాల అని పాఠశాల యాజమాన్యం తెలిపింది.శుక్రవారం పాఠశాల యాజమాన్యం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 1967లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేతుల మీదుగా ఈ స్కూల్‌ను ప్రారంభించారని అప్పటి నుండి ఇప్పటివరకు ఈ స్కూల్ పూర్వ విద్యార్థులు ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించారని అంతటి ఘనచరిత్ర కలిగిన స్కూల్‌పై ఆరోపణలు ప్రచురించడం తగదని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేసింది. విలువలే లక్ష్యంగా నాణ్యమైన విద్యను అందిస్తున్న మా పాఠశాలపై 'నల్లగొండలో ఎయిడెడ్ దందా' అనే శీర్షికను ప్రచురించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. మా పాఠశాలలో చదువుకున్న వేలాది మంది పూర్వ విద్యార్థులు ఆయా రంగాల్లో అత్యున్నత స్థానాల్లో నిపుణులుగా సేవలందిస్తున్నారన్నారు. అలాంటి మా పాఠశాలపై లేనిపోని అబాండాలు వేస్తూ దుష్ప్రచారాలు చేయడం పంట్ల పాఠశాల యాజమాన్యం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఎంపీడీవోగా శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేతపల్లి

కేతేపల్లి మండలం నూతన ఎంపీడీవో గా బి శ్రీనివాసరావు గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న వై హరికృష్ణ జోగులాంబ గద్వాల్ కు బదిలీపై అక్కడికి వెళ్లారు. సూర్యాపేటలో పనిచేస్తున్న బి శ్రీనివాస్ రావు ఇక్కడికి వచ్చారు. ఎంపీడీవో బి శ్రీనివాసరావును మండల పరిషత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

యువత స్వశక్తితో ఎదగాలి

నవతెలంగాణ-చింతపల్లి

యువత స్వశక్తితో ఎదగాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ రవిశంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ సమీపంలో కురుమేడ్ గేట్ వద్ద బిఎస్ఆర్ ఆన్లైన్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుకొని నిరుద్యోగులుగా ఉండకుండా తల్లిదండ్రుల పై ఆధారపడకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ స్వశక్తితో ముందుకు వెళ్లాలని కోరారు. ఈ పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు నూతన విషయాలు తెలుసుకొని ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. బి.ఎస్.ఆర్ ఆన్లైన్ సేవల ప్రొప్రైటర్ చిక్కొండ శిరీష భాస్కర్, అసిస్టెంట్ మేనేజర్ భారతి, పాండు, వీరేశం,రమేష్,భరత్,ప్రేమిక, పంజాబ్ నేషనల్ బ్యాంక్ బీసీలు రహీం, కురుమేటి రామకృష్ణ, పడకంటి మదారు, జెల్ల అనుష నర్సింహగౌడ్ చిక్కొండ చిన్న జంగయ్య తదితరులు ఉన్నారు.

చండూరు ఎంపీడీవోగా వీఎల్ అనురాధ

నవతెలంగాణ-చండూరు

చండూరు ఎంపీడీవోగా వి ఎల్ అనురాధ సిద్దిపేట నుండి ఎన్నికల ట్రాన్సర్ లో భాగంగా బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీవో యాకూబ్ నాయక్ రామన్నపేటకు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె సీట్ లో కూర్చుని శుక్రవారం బాధ్యతలు తీసుకున్నట్లు సూపరింటెంట్ మురళి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధి దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



ఎంపీడీవో సునీతకు ఘనసన్మానం

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల నూతనంగా ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన పి.సునీతను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు శుక్రవారం శాల్వాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీసీటీ-2 పన్నాల రమా మల్లారెడ్డి, సోమ్లాతండా ఎంపీటీసీ సజ్జాన్‌నాయక్, వెంకేపెల్లి మాజీ ఉపసర్పంచ్ సైరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్వాయి నాగరాజు వేర్వేరుగా సన్మానించారు.



ఓటు ద్వారా సరైన నాయకున్ని ఎన్నుకోవాలి

- ఓటు ద్వారా వచ్చిన అధికారంతోనే అన్ని నిర్ణయించబడతాయి
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. ఓటు ద్వారా ఇచ్చిన అధికారంతోనే అన్ని నిర్ణయించబడతాయి. అందువల్ల ప్రతి ఒక్కరు ఓటు వేయడమే కాకుండా సరైన నాయకున్ని ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి కళాశాల విద్యార్థులకు పిలుపునిచ్చారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఎన్నికల పై నిర్వహించిన స్వీప్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల విద్యార్థులకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత మొదటిసారిగా వచ్చిన ఓటు హక్కు అనే అధికారం ద్వారా నే నిత్యజీవితంలో అన్ని వస్తాయని, దానిని దృష్టిలో ఉంచుకొని ఎవరిని ఎన్నుకోవాలో నిర్ణయించుకోవాలని అన్నారు. మనం ఎన్నుకున్న పాలకుల ద్వారానే పరిపాలన జరుగుతుందని, అందువల్ల అందరూ ఓటు వేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల చదువు, లక్ష్యసాధనపై ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని, ఎంతో మంది ఆటో డ్రైవర్ల పిల్లలు, హమాలీ పని చేసే వారి పిల్లలు సైతం ఐఏఎస్ లు అయ్యారని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మనం ఎన్నుకునే లీడర్ల ద్వారానే విద్య అవకాశాలు సైతం వస్తాయని, భవిష్యత్తును నిర్ణయించే ఓటును సక్రమంగా వినియోగించుకోవాల్సిన బాధ్యత యువ ఓటర్ల పై ఉందని పునరుద్ఘాటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వీప్ అవగాహన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులచే ఓటు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోరెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కిరణ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, స్వీప్ నోడల్ అధికారి అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



చేనేత సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-రామన్నపేట

చేనేత సమస్యలను పరిష్కరించాలని, చేనేత సహకార సంఘాలు నిర్వీర్యం కాకుండా ఎన్నికలు పెట్టాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆద్వర్యంలో శనివారం తెలంగాణ చేనేత జౌళిశాఖ, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అసెంబ్లీ ఆవరణలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, చేనేత సహకార సంఘాల ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం రామేశ్వరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. చేనేత సహకార సంఘాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విషయం 51 ఎంక్వరి పేరుతో గత పాలకవర్గాలను ఇబ్బంది పాలు చేసిన విషయాలను వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఎన్నికలు పెట్టకుండా సంఘాలను నిర్వీర్యం చేశారని, జియోట్యాగ్ ల పేరుతో చేనేత పారిశ్రామికులకు జరుగుతున్న ఇబ్బందులు మొదలగు విషయాలు మంత్రి దృష్టికి తీసుకుపోయమని వారు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలు అన్ని కూడా పరిస్కారం చేస్తానని వెంటనే కమిషనర్ తో చర్చించి, సిరిపురం, పోచంపల్లి, నకిరేకల్ సంఘాల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. పిల్లలమర్రి శ్రీనివాస్, సిరిగిరెడ్డి నరసింహారెడ్డి, భారత వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.



'అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే సమాచారం ఇవ్వండి'

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలు భయపడకుండా ధైర్యంగా ఉండాలని ఎస్సై భాస్కర్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం పోచంపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో కొంత మంది వ్యక్తులు అనుమానాస్పదంగా ఆటోల్లో తిరుగుతూ చిన్న పిల్లలను ఎత్తుకొని వెళ్ళుటకు తిరుగుతున్నారు అని, సమాచారం మేరకు, పోచంపల్లి సబ్-ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, సిబ్బంది కలిసి అట్టి ఆటోలను నడుపు వ్యక్తులు అయిన రంజత్ మండల్, శంకర్ మండల్ వారితో పాటుగా కొంత మంది వ్యక్తులను విచారించగ భువనగిరి సమీపంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటూ, జీవనాధారం కోసం ఆటో (TS05 UC4205, KA03NR 0869) లలో గత వారం రోజులుగా పోచంపల్లి మండల పరిధిలో తిరుగుతూ చెట్లకు ఉన్న తేనె తెట్టల నుండి తేనె తేసి అమ్ముకొంటూ జీవనం పొందుతున్నారని తెలిపారు. కావున పోచంపల్లి పోలీస్ వారు వారి యొక్క ఆటోలను తనికి చేసి చూడగా వారి వద్ద ఆటోలలో బకెట్‌లలో తేనే ఉన్నది అని, వారి వద్ద ఆధార కార్డ్‌లను కూడా తనికి చేసినట్టు తెలిపారు.

దేవరకొండ ఎంపీడీఓగా సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ ఎంపీడీవోగా జె సుదర్శన్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవోల బదిలీలో భాగంగా వికారాబాద్ జిల్లా తాండూరు మండలం ఎంపీడీవోగా పనిచేస్తూ బదిలీపై దేవరకొండకు వచ్చారు. గతంలో ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన శర్మ సిద్దిపేట జిల్లా ములుగు మండలం బదిలీపై వెళ్లారు. మండల ఎంపీవోగా టీ నీలిమ బదిలీపై వచ్చారు.



పెద్దవూర ఎంపీడీఓగా వర్కాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



నల్గొండ జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వర్కాల మోహన్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.అధికారుల బదిలీల్లో భాగంగా పిఏ మండలం ఎంపిఓ, ఇంచార్జి ఎంపిడిఓపనిచేస్తూ బదిలీ పై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడి ఓ లక్ష్మి సూర్యాపేట జిల్లాకు బదిలీ పై వెళ్ళారు. అదేవిదంగా ఇక్కడ పనిచేసిన ఎంపీఓ కూస్ రెడ్డి విజయకుమారి బదిలీలలో భాగంగా అనుముల మండలం హాలియా కు వెళ్లారు. పెద్దవూర కు బదిలీ పై వచ్చిన నూతన ఎంపీడిఓ ను కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందిఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రజా సమస్యలనుపరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

'యువత రాజకీయాల్లోకి రావాలి'

నవతెలంగాణ-నల్లగొండటౌన్

రాజకీయాల్లోకి యువత రావాలని, చట్టసభలలో బీసీల రాజ్యధికార దిశగా యువత ఉద్యమించవలసిన అవసరం ఉందని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో బీసీ ప్రజా సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని, అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శుక్రవారం కులగణన చేపడతామని చెప్పడం సంతోషించదగిన విషయమని అది త్వరగా జరిపించాలని కోరారు. బీసీ విద్యార్థుల సమస్యల సాధన కోసం, బీసీల సమస్యల సాధన కోసం పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం హైదరాబాద్ అధ్యక్షులు కొల్లు సతీష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సంపత్ యాదవ్, నాయకులు పి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అఫ్జల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ బీసీ ప్రజా సంఘం జిల్లా అధ్యక్షునిగా సుంకరి మల్లేష్ వర్మ రామన్నపేట మండల అధ్యక్షునిగా నరసింహ చారి కి రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ నియామక పత్రాలను అందజేశారు.



ఇంటర్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు ఉపాధ్యాయులకు వేయొద్దు

- ప్రభుత్వ ఉత్తర్వులను ఉప సంహరించుకోవాలి
- యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం ప్రభుత్వ , ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు విధులు కేటాయిస్తూ పాఠశాలల విద్యా కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులు వెంటనే ఉపసంహరించుకోవాలని టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు పెరుమాళ్ళ వెంకటేశం లు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ విధానం వల్ల సగం మంది ఉపాధ్యాయులు ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యాబోధనకు దూరమవుతారని తెలిపారు. విద్యా సంవత్సరం చివరిలో బోధన చాలా ప్రాధాన్యత ఉంటుందని వారు పేర్కొన్నారు.పాఠాలను రివిజన్ చేసి ఏప్రిల్ నెలలో సమ్మేటివ్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాల్సి ఉన్న ఈ తరుణంలో ఉపాధ్యాయులకు ఇంటర్ పరీక్షల ఇన్విజిలేషన్ విధులు వేయడం వల్ల, పాఠశాల నిర్వహణ అస్తవ్యస్తమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభావం వచ్చే విద్యా సంవత్సరం పైన పడుతుందని వారు తెలిపారు .ఇంటర్ విద్యలో దాదాపు 25శాతం విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో 75 శాతం మంది ప్రవేట్ జూనియర్ కాలేజ్ లో చదువుతున్నారు .కాబట్టి ప్రైవేట్ జూనియర్ కాలేజ్ లో పనిచేస్తున్న ప్రవేట్ జూనియర్ కళాశాల అధ్యాపకులను కూడా ఇన్విజిలేషన్ విధుల్లోకి తీసుకోవాలని సూచించారు. సబ్జెక్ట్ మార్పులతో వారికి ఇన్విజిలేషన్ విధులు కేటాయించాలని వారు ప్రభుత్వానికి సూచించారు.

ఇంటి నిర్మాణ సామగ్రి చోరీ దొంగల అరెస్టు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నూతనంగా నిర్మించుకునే ఇంటి నిర్మాణ సామగ్రి చోరీ చేసిన కేసులో తొమ్మిది మంది దొంగలను పట్టుకున్నట్టు డీఎస్పీ కె. శివరాం రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండలంలోని వట్టిమర్తి గ్రామ స్టేజి వద్ద కొత్తగా ఇంటి నిర్మాణం చేపడుతున్న చింతపల్లి నరసింహ ఇంటి వద్ద సెంట్రింగ్ మేస్త్రి మెట్టు కృష్ణయ్య తన యొక్క సెంట్రింగ్ మెటీరియల్ పెట్టగా దానిని ఈ నెల 15 తెల్లవారుజామున సుమారు గం. 2:30ల సమయంలో కొంతమంది దొంగలు గోధుమ రంగు అశోక్ లేలాండ్ దోస్త్ వాహనంలో దొంగతనం చేసేందుకు వచ్చారు. నిర్మాణ ప్రాంతంలో ఉన్న సెంట్రింగ్ బాక్స్ లను వాహనం లో నింపుకుంటున్న సమయంలో శబ్దం రాగా యజమాని చింతపల్లి నరసింహ నిద్ర లేచి బయటకు వచ్చి చూశాడు. సెంట్రింగ్ సామాగ్రిని వాహనం లో నింపుతుండగా నరసింహ గట్టిగా అరిచాడు. దొంగలు వెంటనే సెంట్రింగ్ బాక్స్ లను లోడ్ చేసుకున్న వాహనంతో పారిపోయారు. ఈ విషయాన్ని సెంట్రింగ్ మేస్త్రి కృష్ణయ్యకు చెప్పగా, ఆయన సంఘటనా స్థలానికి వచ్చి చూడగ తను తీసుకువచ్చిన సుమారు 120 సెంట్రింగ్ బాక్సులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి ఈ నెల. 15వ తేదీన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, ఈ నెల 16 తేదీన చిట్యాల రైల్వే స్టేషన్ క్రాస్ రోడ్ వద్ద ఎస్ఐ సైదా బాబు తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేపట్టారు. తనిఖీలో భాగంగా ఆపగా దొంగలు పోలీసులను చూసి వాహనాన్ని వదిలి పారిపోతుండగా ఎస్సై తన సిబ్బందితో వారిని పట్టుకుని విచారించారు. వారివద్దనుండి రెండు లక్షల విలువ గల 120 సెంట్రింగ్ బాక్స్ లు, పలు కేసుల్లో గల 4 లక్షల రూపాయల నగదు, అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం, రెండు మొబైల్ లు స్వాధీనపరుచుకున్నారు.



దొంగల వివరాలు

పోలీసులకు పట్టుబడిన దొంగలు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం మర్లపాడు తండా కు చెందిన సభావతు సత్తయ్య రమావత్ దేవల సభావత్ సత్తయ్య, నలుగురు మహిళలు అచ్చంపేట మండలం ఘనపురం గ్రామానికి చెందిన అంగోతు నీలావతి, చందంపేట మండలం బుద్ధవని తండాకు చెందిన కేతావత్ జానీ కేతావత్ నాన్కు, దేవరకొండ మండలం షేర్ పల్లి గ్రామానికి చెందిన రమావత్ పద్మతోపాటు మరో ముగ్గురు మైనర్లు పట్టుబడ్డారు వీరి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని వీరిలో ముగ్గురు మైనర్లు కావడంతో జువైనల్ హెూం కి తరలించామన్నారు. పట్టుబడిన వారు గతంలో పలు దొంగతనాలలో నేరస్తులుగా ఉన్నారు. దొంగతనాలు చేసిన వారిని పట్టుకున్నందుకు చిట్యాల ఎస్సై డి సైదాబాబు తో పాటుగా హెడ్ కానిస్టేబుల్ బి.సత్యనారాయణ, ఎస్ కే అహ్మద్ ,కానిస్టేబుళ్లు కే నాగరాజు, ఎండి సలీం, ఎస్ సాయికుమార్, ఏ లింగయ్య, ఆర్ చిన్న బాబు, డబ్ల్యూ పిసి వరలక్ష్మి హెూంగార్డులు సందీప్ శ్రీను లను జిల్లా ఎస్పీ చందన దీప్తి అభినందించినట్లుగా డీఎస్పీ శివరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి సీఐ నాగరాజు ,చిట్యాల ఎస్ఐ సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సేవలో పోలీసులు

- ఎస్పీ చందనాదీప్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో దేవుడి సేవలో ప్రజలు, ప్రజల సేవలో జిల్లా పోలీస్ యంత్రాంగం అని జిల్లా ఎస్పీ చందనా దీప్తి పేర్కొన్నారు.చెరువుగట్టులో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం తెల్లవారుజామున జరగబోయే శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరిగే ప్రదేశాన్ని, గుట్ట పరిసర ప్రాంతాలను కలియ తిరిగి శుక్రవారం పరిశీలించారు. స్వామివారి కల్యాణ ఘట్టంలో తలంబ్రాలు సమర్పించడానికి లక్షలాది భక్తులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆమె పోలీస్ సిబ్బందికి సూచించారు. క్యూలైన్ల వద్ద పకడ్బందీగా బందోబస్తు ఉండాలని ఆదేశించారు. కళ్యాణ మండపం వద్ద వీఐపి ల, ప్రజాప్రతినిధుల తాకిడి ఉన్నందున కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిఎస్పి శివరాం రెడ్డికి సూచించారు. పరిశీలనలో ఆమె వెంట సిఐ కె నాగరాజు నార్కట్ పల్లి ఎస్సై అంతిరెడ్డి సిబ్బంది తదితరులు ఉన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఇరువురు దుర్మరణం

నవతెలంగాణ-మిర్యాలగూడ

బైక్ను వెనుక నుంచి కారు అతివేగంగా ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం త్రిపురారం మండలంలోని అంజనీ పురం కు చెందిన రుద్రాక్ష రాంబాబు (40) పట్టణంలోని ప్రకాష్ నగర్ లో నివాసముటున్నాడు అదేవిధంగా మట్టేసి శ్రీను (38) తో కలిసి నందిపాడు బైపాస్ లో నవనిత వైన్స్ లోని పర్మిట్ రూములో పనిచేస్తున్నారు. గురువారం రాత్రి సుమారు 10.40 గంటల సమయంలో విధులు ముగించుకుని ఇంటికి బైక్ పై బయలుదేరారు. నందిపాడు చౌరస్తా యు టర్నింగ్ అయి ముందుకు వెళుండగా నార్కెట్పల్లి నుంచి ఒంగోలుకు పోతున్న కారు అతివేగంగా వచ్చి వెనకనుంచి ఢీకొట్టింది. దీనితో రుద్రాక్ష రాంబాబు కు తీవ్ర గాయలై అక్కడికక్కడే మృతి చెందాడు. మట్టేసి శ్రీనుకు తీవ్ర గాయాలు కాగా స్థానిక ఏరియా ఆసుపత్రించారు మెరుగైన చికిత్స నిమిత్తం నల్గొండ తరలిస్తుండగా మృతి చెందాడు. ప్రమాదానికి అతివేగమే కారణమని నందిపాడు చౌరస్తా వద్ద స్పీడ్ బేకర్లు ఉన్నప్పటికీ అది గమనించని కార్ డ్రైవర్ అతివేగంగా కారు నడిపి ముందుగా వెళ్తున్న బైక్ ను ఢీకొట్టారు. ఈ మేరకు సీఐ నాగార్జున కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నారు.



దశాబ్దాల కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే మందుల సామేలు అసెంబ్లీలో తిరుమలగిరికి ప్రభుత్వ జూనియర్ కళాశాల, రుద్రమ చెరువును రిజర్వాయర్‌గా, మోత్కూర్ బస్ డిపో ఏర్పాటు కేంద్రాన్ని మంజూరు చేయాలని అడిగిన వెంటనే స్పందించి మంజూరు చేసి దశాబ్దాల కలలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, వెంకట్ రెడ్డిలకు నియోజకవర్గ ప్రెస్ ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో విద్యను అభ్యసిస్తూ, ఫీజులు కట్టలేక, చదువుకోలేక కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తు న్నారన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోలేదని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సుకై, భవిష్యత్‌కు తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



పేదింటిలో మెరిసిన ఆణిముత్యం

నవతెలంగాణ-త్రిపురారం

మండలంలోని నీలయగూడెం గ్రామానికి చెందిన మధ్యతరగతి కుటుంబానికి చెందిన చాగంటి వెంకటేశ్వర్లు ముదిరాజ్, ముత్యాలమ్మ కుమారుడు చాగంటి రాజుముదిరాజ్ గ్రంథాలయంలో చదువుకుంటూ గురుకుల పీజీటీ ఇంగ్లీష్ జాబ్ సాధించాడు. ఈ సందర్భంగా చాగంటి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ తన భార్య, తల్లితండ్రులు, గ్రంథాలయం వారి సహకారంతో తాను గురుకుల ఉద్యోగం సాధించానన్నారు. తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ వేస్ట్ మేనేజ్ మెంట్ పై అవగాహన

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీఎస్కేసీ టాస్క్ విభాగం వారి ఆద్వర్యంలో ఈ వేస్ట్ మేనేజ్మెంట్ పై విద్యార్థులకు ద్యార్థులకు అవగాహన కల్పిచారు, ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. బి. బిక్షమయ్య అధ్యక్షత వహించగా టాస్క్ రిసోర్స్ పర్సన్ కుమారి కార్తికేశ్వరి ఈ వేస్ట్ మేనేజ్ మెంట్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిచారు, విద్యార్థుల ఈ వేస్ట్ మేనేజ్ మెంట్ పై అవగాహనతో పాటు, ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్ వారి మెయిల్ కు పంపిస్తారు. కళాశాల నుండి చాలా మందీ విద్యార్ధిని విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు కూడా పొందారని ఎఫ్టీఎం శ్రావణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.వెంకటరమణ , టీఎస్కేసీ కో ఆర్డినేటర్ డా జి నరేష్, అధ్యాపకులు యస్ కోటయ్య, నరేందర్ రెడ్డి,రమేశ్ ,రమణయ్య,వెంకన్న,హేమా, సునందా, స్వప్నా, నాగరేకరాణి తదితరులు పాల్గొన్నారు,

కులగణన తీర్మానాన్ని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర బీసీలకు శుభసూచికమైన రోజు అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.బీసీకులగణన నిర్ణయం చారిత్రాత్మక మని,కులగణన తీర్మానాన్ని తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేస్తు అసెంబ్లీ హల్ లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మరెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీ కులగుణన చేయడం వల్ల బీసీల యొక్క సామాజిక స్థితిగతులు వారి యొక్క ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లు పెంచినప్పుడల్లా బీసీల జనాభా లెక్కలు లేనందున న్యాయ స్థానాలు రిజర్వేషన్లను కొట్టేస్తున్నాయని అన్నారు.జనగణన వల్ల స్థానిక సంస్థల్లో చట్టసభల్లో బీసీల వాటా ఎంత ఉండాలో తెలుస్తుందని,విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల పెంపునకు జనగణన ఉపయోగపడుతుందన్నారు. యావత్తు బీసీల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బీసీ యువజన నాయకులు పానుగంటి విజయ్, వరికుప్పల మధు పాల్గొన్నారు.

'సంఘ విద్రోహశక్తుల్లారా ఖబర్దార్'

నవతెలంగాణ-మర్రిగూడ

సంఘ విద్రోహశక్తుల్లారా ఖబర్దార్ అని బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి నేరళ్ల ప్రభుదాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,బిఎస్పి శ్రేణులు జన్వాడ దళితులకు న్యాయం జరిగేందుకు ఉద్యమిస్తుంటే అదే ప్రాంతానికి చెందిన మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గుండా రాజకీయాలు చేస్తున్నాడు అని అనడం సిగ్గుచేటని పేర్కొన్నారు.దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న కృషిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని,కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు.కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాటల తీరు పట్ల బిఆర్ఎస్,బిజెపి,కాంగ్రెస్ శ్రేణులు స్పందించకుండా జోష్యం చూస్తున్నారని,దళితులకు న్యాయం జరిగేంత వరకు బిఎస్పి శ్రేణులు ఉద్యమిస్తూనే ఉంటారని పేర్కొన్నారు.



దేశవ్యాప్త కార్మిక, కర్షకుల సమ్మె

నవతెలంగాణ-పెద్దవూర

కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నిరసన కార్యక్రమం పిఎన్ఎం జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ కార్మిక కర్షకుల వ్యతిరేక విధానాలకు చట్టాలను తీసుకొచ్చి రైతులు ,కార్మికుల నడ్డి విరిచిందన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మంగారెడ్డి, డివైఎఫ్ఐ మండల కన్వీనర్ తరి రామకృష్ణ, కెవిపిఎస్ జిల్లా నాయకులు దోరేపల్లి మల్లయ్య,లచ్చిరెడ్డి, పూరే ప్రభాకర్,ఎలక్ట్రీషన్ మండల నాయకులు దేశ నాయక్, జిపి మండల నాయకు రాలు పూర వాదమ్మ సైదమ్మ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆటోలు బంద్..!



నల్లగొండటౌన్..

నవతెలంగాణ-నల్లగొండటౌన్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు యాత్రపై పలువురు ఆటో యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఉపాధి కోల్పోయామని బాధలో ఆటోరిక్షా డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని పేర్కొంటూ శుక్రవారం మహాలక్ష్మి పథకం కు నిరసనగా నలగొండ జిల్లా కేంద్రంలోని స్థానిక గడియారం సెంటర్లో టీఏటీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆదేశాల మేరకు పట్టణంలో ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో బందును నిర్వహించారు. అనంతరం టీఏటీయూ అసెంబ్లీ కన్వీనర్ యాదగిరిగౌడ్ మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకంతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ హనుమంతు నాయక్, ఈదుల వెంకన్న, జాంగిర్, చోటు, శంకర్, సలాం, జానీ, బాబా, లింగరాజు, రోశయ్య, మహేష్, ఈశ్వర్, అంజి, సల్మాన్, ఆటో యూనియన్ సభ్యులు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

భారత రైతు-కూలీ సంఘం ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని ఏఐకేఎంఎస్, ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మనుదహనం చేశారు. ఈసందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు, ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు రావుల వీరేశ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కల్లూరి అయోధ్య,బీరెడ్డి సత్తిరెడ్డి, జానపాటి శంకర్,రావుల వీరేశ్,బి.వి చారి,దాసరి నర్సింహా, పోలె పవన్, దొండ మధు, పోట్లపల్లి రామకృష్ణ, క్రాంతి,షేక్ అఫ్జల్,గోవింద్ అశోక్,ఇంద్రకంటి రవి,తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యావిధానం - 2020 ఉపసంహరించుకోవలని టీఎస్యూ, పీడీఎస్యూ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్యూ జిల్లా అధ్యక్షుడు కొండేటి మురళి, పి డి ఎస్ యు ,జిల్లా కార్యదర్శి పోలె పవన్, విద్యార్థి నాయకులు మమ్మద్ సోహెల్ రాజేశ్వరి, మమత, లక్ష్మి, బొర్ర మధుకర్, కళ్యాణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల టౌన్ : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణ కేంద్రంలో భారీ ఆటోల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుక్కల ముత్యాలు, జిట్ట స్వామి, వరాల వెంకన్న, చింతా సురేష్ ,ఆగు అశోక్ ,కూరెళ్ళ సురేష్ ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో కార్మికుల కడుపును కొట్టొద్దని మహిళలకు ఉచిత బస్సు సర్వీసును రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఆటో కార్మిక డ్రైవర్లు ఆటోలతో స్థానిక రహదారులపై ర్యాలీ నిర్వహించి నిరసన తెలుపుతూ స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం మండల అధ్యక్షులు జి. వెంకన్న, ఉపాధ్యక్షులు ఆర్. రవి మాట్లాడారు. చౌరస్తా సెంటర్ వద్ద ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న ఎస్సై రామ్మూర్తి వచ్చి డ్రైవర్లతో మాట్లాడి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఆదిరాల శ్రీను, జహంగీర్, గోవర్ధన్, జానిమియా, సులేమాన్, రామకృష్ణ, రామంజి, ముత్యాలు, రాము, వెంకటేశ్వర్లు, వెంకటయ్య , యాదయ్య తదితర డ్రైవర్లు కార్మికులు పాల్గొన్నారు.



పీ.ఏ పల్లి...

నకిరేకల్ :దేశంలోని మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వెన్నుపోటు పొడిచిందని నిరసిస్తూ అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి వివిధ సంఘాల నాయకులు పసుపులేటి సోమయ్య అంబటి నరసయ్య బండారి మురళి చింతల ప్రభాకర్ చిత్రాల శేఖర్ పిట్టల అనిల్ మహేష్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి లేబర్ కోడులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బీ ఆర్ టి యు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక, ప్రతినిధులు ఎస్.కె సుల్తానా ఇందిరా విజయలక్ష్మి సత్యవతి లలిత రమాదేవి భారతి విమల శ్రీలత పాల్గొన్నారు.

చండూర్ : ఏఐటీయూసీ ,ఆటోయూనియన్ ఆధ్వర్యంలో.. కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చండూరు,మర్రిగూడెం ఆటో యూనియన్ అధ్యక్షులుగా జిట్టా గోని యాదయ్య ప్రధాన కార్యదర్శి సామ శంకర్ రెడ్డి గట్టుప్పల్ ఆటో యూనియన్ అధ్యక్షులు జావేద్ ప్రధాన కార్యదర్శి లింగస్వామి కారింగి శ్రీను దశరథ, రమేష్ ,గిరి నరసింహ,శ్రీను ,లింగస్వామి యాదయ్య, సైదులు, యాదయ్య, కోన రాములు, విటల్, నరసింహ, లింగస్వామి వెంకన్న పాల్గొన్నారు..

పెద్దఅడిశర్లపల్లి : కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్,మండల కార్యదర్శి పెరిక విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమంలో పాల్గొని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడూరు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షులు మండల రాజశేఖర్, రైతు సంఘం మండల నాయకులు సత్యనారాయణ, పర్వతం శివలింగం, మోతిలాల్ న్నారు.



విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదు

నవతెలంగాణ-మర్రిగూడ

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే సహించే ప్రసక్తే లేదని బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిలువేరు విష్ణు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సమయపాలన పాటించని ఉపాధ్యాయులను, సంఘాల పేరుతో గ్రూపు రాజకీయాలు చేస్తున్న ఉపాధ్యాయులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు .ప్రభుత్వం అధిక మొత్తంలో జీతాలు చెల్లిస్తుంటే కొంతమంది ఉపాధ్యాయులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పర్సంటేజ్ తగ్గటానికి కారణం విద్యార్థుల పట్ల అంకితభావం ఉండని ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు.వెంటనే ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పాఠశాలలను పర్యవేక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, సందీప్,అయితరాజు స్వామి,శివ గౌడ్, ప్రసాద్,రాజు, శేఖర్,రవి, గిరి,హనుమంత్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు

ఐదుగురు పేకాట రాయళ్ల అరెస్టు

64 వేలు నగదు,3 బైకులు 4 సెల్ ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ-దేవరకొండ

పేకాట ఆడుతున్న ఐదుగురిని శుక్రవారం అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు దేవరకొండ సీఐ నరసింహులు తెలిపారు. దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి రూ. 64,640 నగదు,3 బైకులు, 4 మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

'ప్రతి ఒక్కరూ శ్రీ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి'

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్కరూ శ్రీ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో సమైక్య నగర్ శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులను శాల్వాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్త జక్కుల మాధవి సత్యనారాయణ,ఆలయ అర్చకులు అయ్యవారు రామానుజయ్య,మాజీ ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, వార్డు నెంబర్స్ నక్కనమోని శీను,అనంతుల చిన్న మల్లేష్,మాజీ సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య,రాములు, జక్కుల భాస్కర్, కూన మహేందర్,జక్కుల కుమార్,జంగయ్య ,బిక్షమయ్య,జక్కుల సత్యనారాయణ,బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మహా బోగ్ బండార్ కార్యక్రమాన్ని మండల కేంద్రం లోని గాంధీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి వారి సంప్రదాయంలో బావోజీ ప్రత్యేక పూజలతో గిరిజనులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బోడ్య నాయక్,రామచంద్రు నాయక్,గాంసీరాం నాయక్,మున్నా నాయక్, దస్రూ నాయక్,శంకర్ నాయక్,బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్ఓగా రాజ్యలక్ష్మి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జిల్లా రెవెన్యూ అధికారి గా డి. రాజ్యలక్ష్మిని నియమిస్తూ ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లకు జరిగిన బదిలీల్లో భాగంగా హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ లో ల్యాండ్ ఆక్వేషన్ అధికారిగా బాధ్యతలను నిర్వర్తిస్తున్న రాజ్యలక్ష్మి ని నల్లగొండ డిఆర్ఓగా నియమించారు. కాగా గత కొన్ని ఏళ్లుగా డిఆర్ఓ పోస్టు ఖాళీగా ఉండి ఇన్చార్జిల తో కొనసాగుతోంది. నేడు డిఆర్ఓ పోస్ట్ ను భర్తీ చేయడంతో రెవెన్యూ సమస్యలు కొంతమేరైనా పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందని పలువురు కలెక్టరేట్ సిబ్బంది పేర్కొంటున్నారు.

భార్య చనిపోయిన కేసులో భర్తకు 6నెలలు జైలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

వరకట్న వేధింపుల కు తట్టుకోలేక ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించుకొని మృతి చెందిన కేసులో భర్తకు 6 నెలలు కఠిన కారా శిక్ష, 2 వేలు జరిమానా విధించగా జరిమానా కట్టని పక్షంలో మరో 6 నెలలు సాధారణ శిక్ష విధిస్తూ మిర్యాలగూడ ఐదవ అదనపు జిల్లా జడ్జి జి వేణు శుక్రవారం తీర్పించారు. మిర్యాలగూడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన గంధం మనెమ్మ భర్త సైదులు మద్యానికి, చెడు అలవాట్లకు బానిసై వేధింపులకు గురి చేస్తుండగా బాధలు భరించలేక 2016 లో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించుకుంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది ఆమె ఇచ్చిన మరణ వాంగ్మూలం ప్రకారం ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు డీఎస్పీ రాంగోపాల్ చార్జిషీట్ దాఖలు చేయగా నేరం రుజువు కావడంతో పై శిక్ష విధించారు. ఈ కేసును అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మన్నేం మనోహర్ రెడ్డి కేసులు వాదించగా కోర్టు కానిస్టేబుల్ కిషన్ పల్లె జానకి రాములు కోర్టు లైసెన్ అధికారి చెరుకుపల్లి సైదులు సహకారం అందించారు.

నార్కట్‌పల్లి ఎంపీడీఓగా ఉమేష్‌చారి

నవతెలంగాణ -నార్కట్ పల్లి

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కతురోజు ఉమేష్ చారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ బదిలీపై నార్కట్ పల్లి వచ్చారు.



సిబ్బందికి స్వాగతం

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉమేష్ కు కార్యాలయ సిబ్బంది షాలువతో ఘన సత్కారం చేసి స్వాగతం పలికారు. ఇప్పటివరకు ఇన్చార్జిగా ఎంపీడీఓబాధ్యతలు చేపట్టిన కార్యాలయ పర్యవేక్షకులు ప్రదీప్ కుమార్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ విజయవర్ధన్ రెడ్డి, టైపిస్టు విజయ, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ నర్సిరెడ్డి, అశోక్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేడిగడ్డ పాపం బీఆర్ఎస్‌దే

నవతెలంగాణ-రామన్నపేట

కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు కృంగిపోవడం బీఆర్ఎస్ పార్టీ అలసత్వం, మితిమీరిన అవినీతి మూలంగానే జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏఆర్ఎంబికి ప్రాజెక్టులను అప్పగింతకి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకుంటూ సంతకం చేసి ఈరోజు ప్రజలని తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతుందని ఆయన ఆరోపించారు. 9 ఏళ్ల పాలనలో నిరుపేద కుటుంబాలకు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి గొప్పలు చెప్పుకోనే ప్రయత్నం చేస్తుందని, తెలంగాణ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీని నమ్మబోరని తెలిపారు. ఓటమితో టిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని అదే అహంకార ధోరణితో వ్యవహరిస్తున్నారని, మోసపూరితపు మాటలే మాట్లాడుతున్నారని ఆయన నిశ్చితంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 2నెలలు పూర్తి కాకముందే అప్పుడే మా ముఖ్యమంత్రి మీద, ప్రభుత్వం మీద నిందలు వేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి గ్యారంటీలను నెరవేరు స్తుందని తెలిపారు.

పాత గుట్ట బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పాత గుట్ట వార్షిక బ్రహ్మోత్సవాల సంబంధించిన వాల్ పోస్టర్ను శుక్రవారం దేవస్థానం ఈవో రామకృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19 నుండి 25 వతేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని వివరించారు.భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవాలకు హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి ,ఉప కార్యనిర్వాహన అధికారి దోర్బాల భాస్కర్,గజ్వేల్ రమేష్ బాబు ,శ్రవణ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వాపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలుగా బొడ్డుపల్లి విమలతో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యా యులుగా బాధ్యతలు నెరవేర్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, పద్మావతి, సంతోష్ కుమారి, సునీత, రంగారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన చెరువుగట్టు జాతర

- గణపతి పూజలో ఆర్డీఓ, డీఎస్పీ
- హాజరైన ఎమ్మెల్యే సతీమణి పుష్ప, కుమారుడు విపుల్



నవతెలంగాణ - నార్కట్‌పల్లి

తెలంగాణలో కోరుకున్న వారికి కొంగుబంగారంగా నిలుస్తున్న శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టులో శుక్రవారం రథసప్తమి సందర్భంగా శైవ గ్రామ ప్రకారం స్వామివారి కి గణపతి పూజ తో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. గణపతి పూజ శైవ ఆచార ప్రకారం అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజతో వార్షిక బ్రహ్మోత్సవ ఉత్సవ శోభ చోటు చేసుకుంది.యాగ్నికులు సుబ్రహ్మణ్య దీక్షితావదాని మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మొదట యాగ ప్రదక్షణ, గణపతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేపట్టారు.నల్లగొండ ఆర్ డి ఓ రవి, డి ఎస్ పి శివరాం రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే సతీమణి పుష్ప, కుమారుడు విపుల్ లు ముఖ్య అతిథులుగా హాజరై బ్రహ్మోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు.

అతిథులకు ఆలయ సంప్రదాయాల ప్రకారం

ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ,ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, ఈవో నవీన్ కుమార్ లు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, గ్రామ స్థానికులు శశిధర్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ పున్నపు యాదగిరి, గ్రామ మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణ ,మల్గా బాలకృష్ణ, మాజీ డైరెక్టర్ రేగట్టే నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బందుల్లేండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే

- అదరపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత సంక్షేమ వసతి గృహాల అధికారులపై ఉందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఉదయాదిత్య భవన్ సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, సంక్షేమ వసతి గృహాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, వసతి గృహాల పరిశుభ్రత, హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, ఆరోగ్యం తదితర అంశాలపై సమీక్షించారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడమే కాకుండా, నాణ్యమైన భోజనంతో పాటు, వారి ఆరోగ్య, సంక్షేమం దృష్ట్యా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి తదితరులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల విద్య, సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై వివరించారు.

పోచంపల్లిని అభివృద్ధి చేస్తాం

- మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లి మున్సిపల్ అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ సమావేశంలో నిధులు కేటాయించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి కమిషనర్ వీరారెడ్డి అన్నారుశు క్రవారము పోచంపల్లి పురపాలక సంఘ కార్యాలయము చిట్టిపోలు విజయలక్ష్మిఅధ్యక్షతన, కె.వీరా రెడ్డి మునిసిపల్ కమీషనర్ ఆద్వర్యములో 2024-25 ఆర్థికసం. నకు సంబందించిన బడ్జెట్ సమావేశము ఏర్పాటు చేసి బడ్జెట్ ప్రవేశ పెట్టి ఆమోదించారు. సాధారణ అంచనా ఆదాయము రూ.486.74 లక్షలుగా, వ్యయము రూ. 475.58 లక్షలుగా అంచనా వేశారు. ఈ సమావేశములో వైస్ చైర్మెన్ బాత్క లింగస్వామి , కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, మోటే రజిత, దేవరాయ కుమార్, కో-ఆప్షన్ సభ్యులు నుశ్రత్ సుల్తానా మునిసిపల్ ఇంజనీర్ శ్రీరాములు, మేనేజర్ శ్రీనివాస స్వామి, JAO మరియూ TPS రాధాకృష్ణా రెడ్డి, సీ.అసిస్టెంట్, జు. అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఎంపీడీవో, ఎస్సైలకు సన్మానం

నవతెలంగాణ-వలిగొండరూరల్

నూతనంగా బదిలీపై వచ్చిన ఎంపీడీవో జితేందర్ రెడ్డిని, ఎస్సై మహేందర్ లాల్‌ను వెలువర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వెలువర్తి గ్రామ శాఖ అధ్యక్షులు కలుకూరి రాములు, మత్స్యశాఖ చైర్మన్ చెవ్వ వెంకటేశం, దేవాలయ కమిటీ చైర్మన్ నానమాల ఉప్పలయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నాగిళ్ల యాదగిరి, విద్యా కమిటీ చైర్మన్ కడవేరి యాదగిరి, యూత్ అధ్యక్షుడు మల్లెం నరేష్, బుడిగే కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి కబడ్డీ, వాలీబాల్ పోటీలు

నవతెలంగాణ-గుండాల

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు మోత్కూరు పాత తాలూకా స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడోత్సవాలు ప్రారంభించనున్నట్లు పాఠశాల పూర్వ విద్యార్థి ఈరసరపు యాదగిరి గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం 10 గంటలకు మార్చ్ ఫాస్ట్,సాంస్కృతిక కార్యక్రమాలు,పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.18,19 వ తేదీలలో మండల యూపీఎస్ స్థాయి బాలురు,బాలికలకు కబడ్డీ మరియు ఉన్నత పాఠశాలల విభాగంలో తాలూకా స్థాయి బాలురు,బాలికలకు కబడ్డీ,వాలీబాల్ మరియు సీనియర్స్ విభాగంలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ క్రీడా పోటీలలో విద్యార్థులు, క్రీడాకారులు, క్రీడా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ, పూర్వ విద్యార్థులు ఎండీ షర్ఫోద్దీన్, పొడిశెట్టి వెంకన్న, ఇమ్మడి దశరథ, ఎండీ సిరాజుద్దీన్, దేవనబోయిన లింగయ్య, దొడ్డబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు టీఎస్‌యూపీఎస్ జిల్లా స్థాయి సమావేశాలు

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 17న ఆత్మకూరు మండల కేంద్రంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని టీఎస్ యుపిఎస్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ కోరారు. శనివారం మండల కేంద్రంలో విరామ సమయంలో జిల్లాస్థాయి విస్తృత సమావేశాల కరపత్రాలను, ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయ సంక్షేమం కోసం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న ఏకైక సంఘం టిఎస్ యుటిఎఫ్ అని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, విశిష్ట అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావారవి రానున్నారని, ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలువేరు అనిల్ కుమార్, సీనియర్ నాయకులు మట్టా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సోని, సభ్యులు కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గీత, విజయ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పీఈటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్

నవతెలంగాణ-పెద్దవూర



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాన్ని శుక్రవారం తహసీల్దార్ సరోజ పావని, మండల విద్యాధికారి లావూరి బాలునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆధార్‌కార్డ్ ప్రాముఖ్యత చాలా ఉందని ఆస్పత్రుల నుంచి బ్యాంక్‌లు, కళాశాలలు, రేషన్ దుకాణాలు ఇలా ప్రతి దగ్గర ఆధార్ కార్డు అవసరం అవుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, వెల్మ గూడెం జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు హిమావంత్ రెడ్డి, ఉపాధ్యాయులు శైలజ, మండల ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు పులిమాల కృష్ణారావు, మాజీ ఎంపీటిసి లక్ష్మణ్, మేదరి నాగయ్య, సామాజిక కార్యకర్త తగరం శ్రీనివాస్,సిఆర్పీ దుబ్బ పరమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.